1

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

శుక్రవారం | ఫిబ్రవరి 02, 2024 | www.navatelangana.com

భేటీ బచావో, భేటీ పడావో కార్యక్రమం

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని పొట్టేవాని తండా అంగన్వాడీ కేంద్రంలో గురువారం భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చలకుర్తి సెక్టారు ఐసీడీఎస్ సూపర్ వైజర్ గౌసియా బేగం ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బాలలకు ఏదైనా ఆపద ఉంటే 1098,100 ,181 ఉచిత టోల్ ఫ్రీ నెంబరను ఉపయోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ నారాయణమ్మ, ఆయా అంబాలి, మాజీ సర్పంచ్ విజయ బాలవర్ధిరాజు, బాలింతలు సంధ్య, జ్యోతి, సరిత,గ్రామస్తులు మంగ్యా,మంగ్త, అంజలి పాల్గొన్నారు. మండలంలోని రామన్నగూడెం తండ అంగన్వాడీ కేంద్రం లో గురువారం అనుముల శిశు సంక్షేమ శాఖఅధ్వర్యంలో భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్య క్రమానికి అంగన్వాడీ చలకుర్తి సెక్టారు సూపర్ వైజర్ గౌసియా బేగం హాజరై గ్రామం లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ పద్మ, ఆయమ్మ వెంకటమ్మ,నక్కల సైదిరెడ్డి, గుంటుక రామాంజి రెడ్డి గర్భినులు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు



నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణ అసెంబ్లీలో గజ్వేల్ శాసనసభ్యుడిగా, బీఆర్ఎస్ఎల్పీ నేతగా బాధ్యతలు స్వీకరించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను గురువారం బీఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలిశారు. కేసీఆర్‌కు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

16న కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలి

- సీఐటీయూ రాష్ట్ర నాయకుల డబ్బికార్ మల్లేష్



నవతెలంగాణ-మిర్యాలగూడ

ఈ నెల 16న తలపెట్టిన దేశవ్యాప్త కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ఆ సంఘం కార్యాలయంలో బిల్డింగ్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కులను కాలరాసేందుకు తీసుకొచ్చిన నాలుగు లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ప్రమాదం జరిగినప్పుడు ఆ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు తిరుపతి రామ్మూర్తి,రాగిరెడ్డి మంగా రెడ్డి, బిఎం నాయుడు, యూనియన్ అధ్యక్షులు మంద రాజు ప్రధాన కార్యదర్శి ఎస్పీ సైదులు నాయక్ కోశాధికారి పాశం గోవర్ధన్ రెడ్డి, బుచ్చిబాబు, ప్రసాద్, వెంకన్న, నాగరాజు, శ్రీను, మాధవరెడ్డి, అలీమ్, కొటేష్, ఎండి గౌస్ తదితరులు పాల్గొన్నారు.

హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో...

16న జరిగే కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని ఎఫ్‌సీఐ హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించి ఈ యూనిట్ మేనేజర్ సుఖేష్ కు సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా ఆ యూనియన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయాలన్నారు. కొత్తగా అమలు చేయబోతున్న నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ యూనియన్ నాయకులు శంకర్ నాయక్, భాషా, జబ్బార్, బద్రు, సోమ, పాండు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలు సమ్మె నోటీస్ అందజేత

దేశవ్యాప్త సమ్మెకు సహకరించాలనిసీఐటీయూజిల్లా నాయకులు తిరుపతి రామ్మూర్తి కోరారు. అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం ఐసీడీఎస్ అధికారులకు సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లకు రూ.26వేల వేతనమివ్వాలని డిమాండ్ చేశారు. 16న సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ యూనియన్ జిల్లా కార్యదర్శి బొందు పార్వతి, ప్రమీల, ఉపాధ్యక్షురాలు జిల్లా కమిటీ మెంబర్లు నాగమణి, రసీదా బేగం, అరుణ, కవిత తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 16న తలపెట్టిన దేశ వ్యాప్త గ్రామీణ బంద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని చిట్యాల మాజీ సర్పంచ్ జిట్ట నగేష్ కోరారు. గురువారం స్థానిక రైస్ మిల్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తెరటుపల్లి హన్మంతుకు మిల్లు డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) సభ్యులు సమ్మె నోటీసు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైస్ మిల్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ఏళ్ల మారయ్య, కడగంచి నర్సింహా, సంఘం నాయకులు జడల మల్లేశం, గోధుమగడ్డ వెంకట్ రెడ్డి, మల్లారెడ్డి, నాగయ్య, సత్తయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలు సమ్మె నోటీస్

నల్లగొండటౌన్ : ఈ నెల 16న తలపెట్టిన కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్‌లో తాము పాల్గొంటున్నామని అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు గురువారం స్థానిక సీడీపీఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ యండి.బాసిద్‌కు సమ్మె నోటీస్‌అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ శక్తులకు అమ్ముతూ దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ ,అండ్ హెల్పర్స్ యూనియన్ నల్లగొండ ప్రాజెక్టు నాయకులు పాతూరి లక్ష్మి ప్రకృతాంబ, సరోజిని,శ్రీ లక్ష్మి, స్వప్న, సునీత, మంగమ్మ,పూలమ్మ, జయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

కేతెపల్లి : ఈనెల 16న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలనిసీఐటీయూ మండల కన్వీనర్ ఆదిమల సుధీర్ పిలుపునిచ్చారు. మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీ కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం ఎంఈఓకి సమ్మె నోటీస్‌ను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో మండల కమిటీ అధ్యక్షులు కోనేటి ముత్తమ్మ కార్యదర్శి బొజ్జా ఎల్లమ్మ సునీత ,కార్మికులు పాల్గొన్నారు.

వేములపల్లి : కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ పుల 16న ఆశావర్కర్లు చేపట్టే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలని గురువారం సీఐటీయూ జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్ ప్రకటనలో తెలిపారు. సమ్మెలో భాగంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశాల తరపున వారి డిమాండ్స్ నెరవేర్చాలని కోరుతూ డాక్టర్‌కి సమ్మె నోటీసు అందజేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ కోడి రెక్క వెంకన్న, నాయకులు వడ్డే గాని సైదులు, ఆశాలు విగ్నేశ్వరి, రాధిక ,లక్ష్మి, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్తంగా సమ్మెలో పాల్గొనేందుకు గురువారం సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య ఆధ్వర్యంలో మర్రిగూడ గ్రామపంచాయతీ సిబ్బంది పంచాయతీ కార్యదర్శి యూసుఫ్‌కు సమ్మె నోటీసును అందజేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు ఊరు పక్క వెంకటయ్య, ఒంపు ముత్తమ్మ,ఐతపాక పద్మ, గ్యార యాదగిరి, ఆవుల ముత్తయ్య, ఇందిరమ్మ జంగమ్మ, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి : ఈనెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో ఆశా వర్కర్లు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆశా వర్కర్ల యూనియన్ చింతపల్లి మండల అధ్యక్షురాలు గడల పుష్పలత కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ఆశావర్కర్లు అనేక సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు సేవలందిస్తూ చాలీచాలని వేతనాలతో తమ కుటుంబాలు గడవక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యాధికారి శ్రీదేవి డాక్టర్ ఇక్బాల్‌కు సమ్మె నోటీసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షురాలు సుంకోజు పద్మ, మండల సహాయ కార్యదర్శి జబ్బు పార్వతి, జర్పుల సునీత, పి.జ్యోతి, పాల్గొన్నారు.

బీజేపీ కార్పొరేట్ ,మతతత్వ విధానాలను ప్రతిఘటిద్దాం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు- జూలకంటి రంగారెడ్డి



నవతెలంగాణ-హాలియా

కేంద్ర బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్పొరేట్ , మతతత్వ విధానాలను ప్రతిఘటించాలని, కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై చార్జిషీట్ ప్రకటించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుల జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం హాలియాలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రపంచంలోనే 125 దేశాల్లో ఆకలిలో భారత్ 11 స్థానంలో ఉందని మానవాభివృద్ధిలో 191 దేశాల్లో ఇండియా 137 స్థానంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ ,నరేంద్ర మోడీ విధానాల వల్ల కార్పొరేట్ సంస్థల లాభాలు గరిష్ట స్థాయికి చేరాయన్నారు. పేదల వాస్తవ ఆదాయం 11 శాతానికి పడిపోయిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు, సహజ వనరులను కార్పొరేట్ల పరం చేసిందన్నారు. ఊహాత్మక అమ్మకాల పేరుతో ప్రభుత్వ సంస్థల్లో 100శాతం వాటాలు తెగనమ్ముతుందని విమర్శించారు. 2014లో స్వామినాథన్ కమిటీ సిఫారసుల మేరకు రైతుల పండించిన పంటకు ఎంఎస్పీ చెల్లిస్తానని హామీని బీజేపీ ప్రభుత్వం నిలబెట్టుకో లేదన్నారు. అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర ఏసీ 2 ప్లస్ 50శాతం ఉండేలా చట్టబద్ధత కల్పించాలన్నారు.హిందూ రాజ్య స్థాపన లక్ష్యంగా ఆర్ఎస్ఎస్ తన యజెండాను ముందుకు తీసుకెళు ందన్నారు. నిరుద్యోగం ధరల పెరుగుదలకు పేదరికం ఆకలి మొదలైన కీలక అంశాలను ప్రజల దృష్టి నుండి మరల్చడానికి ఆర్ఎస్ఎస్ నేతృత్వంలోని మతతత్వ శక్తులు ప్రయత్నిస్తున్నాయన్నారు.

సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ ఎందరో ప్రాణత్యాగాలు చేసే సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని రూపుమాపి 12 గంటలు 14 గంటలు చేసే విధంగా చట్టాలు తీసుకొస్తుందన్నారు .44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా చేసి కార్మికుల శ్రమ దోపిడీ చేస్తూ కార్పొరేట్ సంస్థలకు కొమ్ముగాస్తుందన్నారు. ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు, ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కూన్‌రెడ్డి నాగిరెడ్డి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను నాయకులు ఎస్‌కే. బషీర్, కొత్త శ్రీనివాస్ రెడ్డి, దుబ్బా రామచంద్రయ్య, కందుకూరు కోటేష్ ,వనమాల కామేశ్వర్, కోమల గురవయ్య, బొడ్డు లింగయ్య, చిలుముల దుర్గయ్య, రేవల్లి వెంకటేశ్వర్లు ,ఎస్‌కే చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ధనలక్ష్మి అంత్యక్రియలు



నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పట్టణానికి చెందిన పిల్లలమర్రి ధనలక్ష్మి అంత్యక్రియలు గురువారం బంధువుల అశ్రు నయనాల మధ్య జరిగాయి. వారం రోజులపాటు తీర్థయాత్రలకు వెళ్లి వస్తున్న పిల్లలమర్రి వెంకటేశం, చెరుపల్లి శేషగిరి దంపతులు బుధవారం ఉదయం నల్లగొండ రైల్వే స్టేషన్ లో విశాఖ ఎక్స్ ప్రెస్ రైలు దిగుతున్న సందర్భంలో ప్రమాదవశాత్తు ధనలక్ష్మి కాలుజారి రైలు కింద పడిన సంఘటనలో తల పగిలి అక్కడికక్కడే మృతి చెందింది. విషయం తెలుసుకున్న సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ,పుచ్చకాయల నర్సిరెడ్డి తదితర అనుచరులతో కలిసి సంఘటనా స్థలానికి చేరుకొని రైల్వే పోలీసులతో చర్చించిన అనంతరం పోస్టుమార్టం నిమిత్తమై నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు ధనలక్ష్మికి సమీప బంధువైన సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, నారి ఐలయ్య, పాలడుగు నాగార్జున, పాలడుగు ప్రభావతి, బండ శ్రీశైలం ,సిహెచ్.లక్ష్మీనారాయణ, నవతెలంగాణ రీజియన్ మేనేజర్ మట్టయ్య, పంచలింగం, గంజి మురళీధర్, జిట్ట నగేష్ తదితరులు నివాళులర్పించారు. గురువారం ధనలక్ష్మి ఇంటి వద్ద అఖిలభారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి, చిట్యాల చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షులు చెరుపల్లి రామచంద్రం ,కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ పిల్లలమర్రి రాములు, భక్త మార్కండేయ పద్మశాలి సంఘం నాయకులు జెల్ల మనోహర్ ,మిర్యాల ప్రకాష్ ,మిర్యాల రామాంజనేయులు, కందగట్ల గణేష్ సంతాపం తెలిపారు.

ఆపరేషన్ స్మైల్ ద్వారా 59 మంది బాలలకు విముక్తి

- పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తప్పవు
- బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి
- ఎస్పీ చందనా దీప్తి



నవతెలంగాణ-నల్లగొండటౌన్

నిరాదరణకు గురైన, తప్పిపోయిన, వెట్టి చాకిరికి గురౌవుతున్న బాలబాలికలను గుర్తించి వారిని సంరక్షించడం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి సంవత్సరం ఆపరేషన్ స్మైల్,ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయని జిల్లా ఎస్పీ చందనా దీప్తి గురువారం తెలిపారు. ఈ నెల జనవరి 1వ తేదీ నుండి నల్గొండ జిల్లా వ్యాప్తంగా నెల రోజులుగా నిర్వహించిన ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం ద్వారా 59 మంది బాలలను గుర్తించామన్నారు. వీరిలో 58 మంది బాలురు,ఒక బాలికను గుర్తించి 49 క్రిమినల్ కేసులు నమోదు చేశామని తెలిపారు. ఎవరైనా బాలలస్వేచ్ఛకు, వికాసానికి భంగం కలిగించిన, వెట్టి చాకిరీ చేయించినా అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నెల రోజులుగా జిల్లాలో సబ్ డివిజన్ వారీగా మూడు పోలీస్ టీమ్స్ లేబర్, చైల్డ్ కేర్, రెవెన్యూ, హెల్త్, ఐసిడిఎస్ , శిశు సంక్షేమం అధికారులతో సమన్వయంగా కలిసి పనిచేశాయన్నారు. నిరాదరణకు గురైన, తప్పిపోయిన పిల్లలు ఉన్న, వెట్టి చాకిరీకి గురవుతున్న పిల్లలు ఉన్న పోలీసులకు, చైల్డ్ కేర్ వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు.

6లోగా ఓటు నమోదు చేసుకోవాలి : తీన్మార్ మల్లన్న

నవతెలంగాణ-మిర్యాలగూడ



వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం చెందిన పట్టబద్రులు ఈ నెల6 గడువలోగాతమ ఓటును నమోదు చేసుకో వాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తీన్మార్ మల్లన్న కోరారు. గురువారం ఎమ్మెల్యే బీఎల్ఆర్ క్యాంపు కార్యాలయంలో ఓటర్ నమోదుపై పట్టభద్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పట్టభద్రులు తమ ఓటును తహసీల్దార్ కార్యాలయం నేరుగా గాని ఆన్ లైన్ ద్వారా గాని దరఖాస్తు చేసుకోవాలని కోరారు. గతంలో ఓటు హక్కు కలిగి ఉన్న పట్టబద్రులు మరోసారి తమ ఓటు కోసం తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి, పొదిలి శ్రీనివాస్, అర్జున్, శాగం జలంధర్ రెడ్డి, శంకర్ రెడ్డి, శంకర్ నాయక్, సిద్దు నాయక్, చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

పూర్తికాని భవనాలను ప్రారంభించడం తగదు : కాంగ్రెస్

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ మం డలంలో ప్రొటో కాల్ నిబంధ నలకు విరుద్ధంగా అసంపూర్తి గ్రామప ంచాయతీ భవనా లను బీఆ ర్ఎస్ కుచెందిన ఎంపీపీ, జెడ్పీటీసీ, సర్పం చులు ప్రారంభించడం తగదని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, కాంగ్రెస్ మండల నాయకులు చలపతిరావు శంకర్ నాయక్, శంకర్‌రెడ్డి, జగ్గారెడ్డి, శ్రీనివాస్ విక్టోరియా, సిద్దు నాయక్ పేర్కొన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారు విలేకర్లతో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు గ్రామపంచాయతీ భవనాలు పూర్తి కాకముందే అధికారులకు సమాచారం ఇవ్వకుండా ప్రారంభించడం ఏమిటని ప్రశ్నించారు. సర్పంచులకు కాంగ్రెస్ పార్టీ గౌరవిస్తుందని, సర్పంచుల పదవీకాలం పూర్తవుతుందని తమహయాంలో ఏదో చేసినట్లుగా పూర్తికాని భవనాలు ప్రారంభించడం హాస్యాస్పదమన్నారు.

అంజయ్యకు నివాళులర్పించిన సీపీఐ(ఎం) నాయకులు



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్గొండ పట్టణం హౌసింగ్ బోర్డు సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు సలివోజు అంజయ్య చారి (దోనకల్) గురువారం ఉదయం అనారోగ్యంతో మృతిచెందాడు. ఆయన భౌతిక కాయంపై ఆ పార్టీ నాయకులు ఎర్రజెండా కప్పి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అంత్యక్రియలు నేడు జరగనున్నాయి. నివాళులర్పించిన వారిలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య, శాఖ సభ్యులు కళ్లెం బుచ్చిరెడ్డి, కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ పట్టణ అధ్యక్షుడు సలివోజు సైదాచారి, కార్యదర్శి దాసోజు ప్రభు చారి, ఉపాధ్యక్షులు బై రోజు ఆంజనేయులు, సొల్లేటి యాదగిరి, పోలోజు శ్రీనివాస చారి, గుంటోజు సోమయాచారి, ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ ఎఫ్ జిల్లా నాయకులు శ్యాంసుందర్, వారి కుటుంబ సభ్యులు పారిజాత, సురేష్ ,నరేష్ నరేష్ ఉన్నారు.

కొండమల్లేపల్లి ప్రజలకు రుణపడి ఉంటా



నవతెలంగాణ-కొండమల్లేపల్లి

2019లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన నాకు ఓటు వేసి గెలిపించినటువంటి కొండమల్లేపల్లి గ్రామ ప్రజలందరికీ ఎల్లప్పుడు రుణపడి ఉంటానని సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్ గురువారం ప్రకటనలో తెలిపారు. కొండమల్లేపల్లి గ్రామ అభివృద్ధి కోసం తన పదవి కాలంలో మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ నాయక్ ఆధ్వర్యంలో అధిక నిధులు తెచ్చి సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజ్ నిర్మాణాలు, మంచినీటి సౌకర్యం, పబ్లిక్ పార్క్ ఏర్పాటు, స్థానిక రహదారులపై హైమాక్స్, బట్టర్ఫ్లై విద్యుత్ లైట్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. గ్రామంలో ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అనేక మౌలిక సదుపాయాల కల్పన గ్రామ ప్రజల అభివృద్ధి కోసం కృషి చేశానని తెలిపారు. ఉత్తమ సర్పంచ్ గా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నట్లు పేర్కొన్నారు. పదవి కాలం ముగిసిన కూడా గ్రామ ప్రజలందరికీ అందుబాటులో ఉండి సమస్య తలెత్తకుండా ఎవరికి ఏ ఆపద వచ్చినా తోడుగా ఉంటానని తెలిపారు.తనకు సహకరించినటువంటి పాలకవర్గానికి, వార్డు సభ్యులందరికీ వివిధ శాఖల అధికారులకు, పత్రికా మిత్రులకు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

అభ్యాస్ టెక్నో స్కూల్లో స్వపరిపాలనా దినోత్సవం

నవతెలంగాణ-మిర్యాలగూడ



పట్టణంలోని అభ్యాస్ ఈ టెక్నో హైస్కూల్లో గురువారం స్వపరిపాలనా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు అధికారులు ,ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులుగా అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మెన్ వంగాల నిరంజన్ రెడ్డి, డైరెక్టర్ వంగాల పుష్పలత మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలతో పాటు జీవిత లక్ష్యం ఏర్పడుతుందన్నారు. భవిష్యత్తులో స్థిరపడేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం పాండురంగ, ఇన్‌చార్జిలు సలాకర్, నరసింహారెడ్డి, నాగరాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేతగాని కృష్ణకు ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని చెర్వుగట్టు గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నేతగాని కృష్ణ ఇటీవల అనారోగ్యానికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుడంగా గురువారం ఎమ్మెల్యే వేముల వీరేశం పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు . ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు గంగాధర్ గడుసు శశిధర్ రెడ్డి ఉన్నారు.

ఎల్‌ఓసీ అందజేత

నవతెలంగాణ-నాంపల్లి

మండలంలోని మెళ్లవాయి గ్రామానికి చెందిన బుషిపాక చిట్టెమ్మకు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన 2 లక్షలా 50 వేల రూపాయల ఎల్‌ఓసీని గురువారం కాంగ్రెస్ జిల్లా నాయకులు ఎరెడ్ల రఘుపతి రెడ్డి, పూల వెంకటయ్య, మెల్లవాయి మాజీ ఎంపీటీసీ గట్ల రాధ రాజశేఖర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ గుండెబోయిన మైవమ్మ నారాయణ, ఉప సర్పంచ్, బుషిపాక గంగ శ్రీను అందజేశారు. ఎఈ కార్యక్రమంలో పాటుగా వార్డు సభ్యులు నారోజు రాము, జక్కుల యాదగిరి, పల్స వెంకటమ్మ, డేరంగుల నరసింహ, అబ్బనబోయిన హనుమంతు, బొడ్డుపల్లి హరికృష్ణ, భూతం నరసింహ, పగిళ్ల శివ, బొడ్డుపల్లి వెంకటయ్య, బుషిపాక కాశయ్య వేముల శీను పాల్గొన్నారు.

దేవరకొండ సీఐగా నరసింహులు

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ సీఐగా ఎం. నర్సింహులు గురువారం బాధ్యతలు స్వీకరించారు .ఆయన గతంలో నాగర్ కర్నూల్ సీఐగా విధులు నిర్వర్తించారు .ఇక్కడ పని చేసిన సీఐ నాగభూషణ్ రావు హైదరాబాద్‌కు బదిలీ అయ్యారు. పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణకు ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ప్రజలు సహకరించాలని కోరారు.

గద్దర్ అవార్డు పట్లహర్షం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

ప్రజాయుద్ధనౌక గద్దర్ జయంతి సందర్భంగా నంది అవార్డుల స్థానంలో గద్దర్ అవార్డులను ఇస్తామని ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఎంఎస్‌ఎఫ్ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి చేకూరి గణేష్ మాదిగ గురువారం ఒక ప్రకటనతో హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణలో గద్దర్ పేరు మీద సంస్కృతిగా యూనివర్సిటీ ఏర్పాటు చేయడంతో పాటు మెదక్ జిల్లాకు గద్దర్ పేరును పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలి



నవతెలంగాణ-చిట్యాలటౌన్

గ్రామపంచాయతీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ డిమాండ్ చేశారు. మండలంలోని పిట్టంపల్లి గ్రామంలో నిర్మించిన గ్రామ పంచా యతీ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) దిమ్మెను ఆ సంఘం నాయ ఒకులు మేడి శంక రయ్య ఆవిష్కరి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కనీస వేతన చట్టాన్ని అమలు పరచటంలో పాలక పక్షాలు పూర్తిగా విఫలమ య్యాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి అరూరి శ్రీను, మండల నాయకులు మెట్టు నర్సింహా, పరమేష్, సర్పంచ్ బాబు, మాజీ సర్పంచ్ మైల యాదయ్య, వివిధ ప్రజా సంఘాల నాయకులు దుర్గయ్య, యాదయ్య, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

హమాలీలను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న హమాలీలను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి. సలీం, తెలంగాణ ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మహిళా ప్రాంగణం, ఇందిరానగర్, బేవరేజెస్ గోదాంలో హమాలీ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలు బేవరేజెస్, ఎఫ్సీఐ, ఎలక్ట్రిసిటీ స్టోర్, మార్కెట్, సివిల్ సప్లై, సిడబ్ల్యుసి,ఎస్ డబ్ల్యుసి, రైల్వే గోదాములలో పనిచేస్తున్న అమాలీలను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించి పే స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 16న కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్ లో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం డిపో మేనేజర్ శ్రీనివాసరావుకుసమ్మె నోటీసు అందజేశారు. ఈ సమావేశంలో ఆ యూనియన్ నల్గొండ డిపో అధ్యక్షులు సల్లా యాదయ్య, కార్యదర్శి లోడంగి ఉపేందర్, ఉపాధ్యక్షులు వంగురి అశోక్, నాగరాజు, మధుసూదన్, శ్రీను, సతీష్, నరేష్, స్వామి అయిలేష్, తదితరులు పాల్గొన్నారు.

సాయి మందిర నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం



నవతెలంగాణ-నకిరేకల్

శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ నకిరేకల్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం మహోత్సవ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కౌన్సిలర్లు గాజుల సుకన్య ,స్వామి హాజరై నూతన కార్యవర్గం చే ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన కార్యవర్గంలో ఫౌండర్ చైర్మెన్‌గా కాసం లింగయ్య, అధ్యక్షులుగా వనమా వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా తొనుపునూరి శ్రీనివాసు, గట్టు శ్యామ్ సుందర్, ప్రధాన కార్యదర్శిగా యాట మధుసూదన్ రెడ్డి , కోశాధికారిగా ఉప్పల వెంకటరమణ, సహాయ కార్యదర్శిగా తోనుపునూరి రాంబాబు, వలిశెట్టి స్వప్న, బాణాల రామ్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా నోముల గోవిందరాజులు, వీరవెల్లి రఘునాథ్, కందగట్ల మమత, బండారు వేణుగోపాల్, కార్యవర్గ సభ్యులుగా డాక్టర్ రాపోలు రఘునందన్, కురెళ్ళ శ్రీనివాసు, దేవరశెట్టి మధుసూదన్, బొబ్బలి నరసింహారెడ్డి, దాచెపల్లి శ్రీనివాసు, పిల్లలమర్రి సునీత, కందగట్ల పవన్, జోర్రీగల శ్రీనివాసు, పోతుల రాములు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

మొబైల్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలోనీ మొబైల్ షాప్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గంను గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పాక శంకర్, గౌరవాధ్యక్షులుగా పోగుల నగేష్ , బండారు నర్సింహ, జమాల్ పాష, ఉపాధ్యక్షులుగా ఎస్ కే.సయ్యద్, కే.అజయ్ , జే. అనిల్ , కోశాధికారిగా కొండూరు సంతోష్, పోగుల వెంకన్న, నల్ల సతీష్, సహాయ కోశాధికారిగా నిమ్మల శ్రీను , బండారి మహేష్ , బుడిగ సతీష్ ఎన్నికయ్యారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులు స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశంను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన కార్యవర్గాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

గ్రామాల వారీగా స్పెషల్ ఆఫీసర్ల కేటాయింపు

నవతెలంగాణ-మర్రిగూడ

సర్పంచుల ఐదేండ్ల పదవీకాలం ముగియడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని18 గ్రామపంచాయతీలలో స్పెషల్ ఆఫీసర్లను కేటాయించినట్లు ఎంపీడీవో జే.వెంకటేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మర్రిగూడ, రాజపేట తండా(జే. వెంకటేశ్వరరావు,ఎంపీడీవో),వట్టిపల్లి, కొండూరు(ఎం. హేమలత,ఏఓ),కుదాభక్షపల్లి, వెంకేపల్లి(జే.తారక రామన్, డిప్యూటీ తాసిల్దార్), దామెర భీమనపల్లి, కమ్మగూడ(జే. పాల్,వెటర్నరీ డాక్టర్), లెంకలపల్లి, కొట్టాల(కె. యశ్వంత్ పిఆర్ఏఈ), ఎరగండ్లపల్లి, అజ్జిలాపురం(టి.రాఘవేందర్,ఏఈ), శివన్నగూడ, మేటి చందాపురం (బి.శ్రీనివాసులు,తాసిల్దార్),తిరుగండ్లపల్లి, తమ్మడపల్లి(సయ్యద్ యాకూబ్, సూపరింటెండెంట్), రాంరెడ్డి పల్లి, సరంపేట(వెంకటేశ్వర్లు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ)లను నియమిొచారు.

పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

తీన్మార్ మల్లన్న

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టభద్రులు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని తీన్మార్ మల్లన్న సూచించారు. గురువారం పట్టణంలోని మాజీ సర్పంచ్ పారా సీతయ్య కార్యాలయాన్ని సందర్శించి మాట్లాడారు . నల్లగొండ వరంగల్ ఖమ్మం మూడు ఉమ్మడి జిల్లాలలోనే పట్టబద్రులు ఎమ్మెల్సీ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని తెలిపారు. మిర్యాలగూడెం నుండి సూర్యాపేట వెళ్తున్నట్టు తెలిపారు. మార్గమధ్యలో కోదాడలో మాజీ సర్పంచ్ పారా సీతయ్య ను కలిసి పోతున్నట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ తోట శ్రీను, పాలూరి సత్యనారాయణ, సైదా నాయక్, ఎడవెల్లి బాలిరెడ్డి, కొవ్వూరి వెంకట్రావు, చింతలపాటి శేఖర్, అడ్వకేట్ మేకల వెంకట్రావు ,మైనార్టీ సెల్ నాయకులు యాకూబ్, బీసీ నాయకులు చలగంటి రామారావు, ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు శ్రీనివాస్, టౌన్ ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు బీమ్ శెట్టి వెంకటేశ్వర్లు, ఆళ్ల భాగ్యరాజ్ ,బండ్ల దాస్, లెక్చరర్ సైదులు, సీతన్న మిత్రమండలి తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-హుజూర్‌నగర్



పట్టణంలోని 11వవార్డులో ని గుర్రం జాషువా ఎస్సీకాలనీలో సీసీరోడ్డు పనులకు, కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను గురువారం మాజీ జెడ్పీటీసీ గళ్ళ వెంకటేశ్వర్లు ,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కస్తాల శ్రావణ్ కుమార్ ప్రారంభించారు. మంత్రి నలమాల ఉత్తమ్‌కుమార్ రెడ్డి గతంలో ఎంపీగా ఉన్న సమయంలో విడుదలైన నిధుల నుండి మంజూరైన నిధులతో పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సీతారాములు ,ఉపాధ్యక్షుడు జక్కుల మల్లయ్య, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోతుల జ్ఞానయ్య ,మున్సిపల్ కౌన్సిలర్లు శ ంబయ్య, కారంగుల విజయ వీరబాబు, సైదులు పాల్గొన్నారు.

నేడు సాగర్ ఎస్ఈ కార్యాలయ ముట్టడిని జయప్రదం చేయండి

నవతెలంగాణ- హుజూర్‌నగర్‌రూరల్

నాగార్జునసాగర్ ఎడమకాలువకు నీటిని విడుదల చేసి ఎండిపోతున్న వరి పంటలను కాపాడాలని కోరుతూ నేడు సాగర్ ఎస్ఈ కార్యాలయ ముట్టడిని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ పిలుపునిచ్చారు. గురువారం మండలపరిధిలోని అమరవరం గ్రామంలో రైతులతో మాట్లాడుతూ సాగర్ ఎడమకాలువ పరిధిలో బోరు బావుల కింద సాగుచేసిన వరిచేలు చేతికొచ్చే దశలో ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సాగర్ ప్రాజెక్టులో నీటి లభ్యతను బట్టి ఎడమకాలువకు నీటిని విడుదల చేసి చెరువులు, కుంటలు నింపి భూగర్భ జలాలు పెంపొందించి పంటలను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాగర్ ఆయకట్టు కింద రైతులు షేక్ సైదా, కొప్పుల రామిరెడ్డి, తేనె సీతారాములు, శ్రీంభిరెడ్డి, కట్ల శ్రీను, అమరబోయిన మట్టయ్య, తేనె చిన్న సైదులు, మైసూరు బాల సైదులు, వెంకన్న పాల్గొన్నారు.

పాలకీడు : నాగార్జునసాగర్ ఎస్సీ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని,్ సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ కోరారు. గురువారం స్థానికంగా ఆయన



విలేకర్లతో మాట్లాడారు. రైతుల ఆందోళన ఫలితంగా సాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేసిన ప్రభుత్వం నేరుగా ఖమ్మం జిల్లా ప్రజల తాగునీటి అవసరాల కోసం పాలేరు రిజర్వాయర్ నింపడానికి తీసుకువెళ్లటం అన్యాయమని తెలిపారు. సాగర్ ఎడమ కాలువ కింద రైతులు వరిసాగు చేశారని, అవి ఎండిపోతున్నాయని వెంటనే నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ పగడాల మట్టేష్, రైతు సంఘం నాయకులు ఎర్రెడ్ల మల్లారెడ్డి,ఆర్లపూడి వీరభద్రం,దిద్దకుంట్ల పురుషోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరు : నేడు నాగార్జునసాగర్‌లో ఎస్ ఈ కార్యాలయ ముట్టడిని జయప్రదం చేయాలని జిల్లా కమిటీ సభ్యులు జే.నరసింహరావు అన్నారు. బుధవారం మండలంలోని బేతవోలు గ్రామంలో ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాగార్జునసాగర్ ఎడమకాలువకు నీటిని విడుదల చేసి మిర్యాలగూడెం, హుజూర్‌నగర్, కోదాడ ప్రాంతాలలో చెరువులను కుంటలను నింపి తాగుసాగునీటి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ ముట్టడిలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి నాగాటి చిన్న రాములు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నారసాని వెంకటేశ్వర్లు, బత్తిని వెంకటయ్య, వై లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు ప్రదానం

నవతెలంగాణ-తిరుమలగిరి

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోషల్ టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో గురువారం మండల స్థాయిలో టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ పోటీలలో ఆంగ్ల మాధ్యమంలో మోడల్ స్కూల్ విద్యార్థి వి.కావ్య, తెలుగు మాధ్యమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుండెపురి విద్యార్థి పి మౌనిక ప్రథమ స్థానంలో, అదేవిధంగా వెలిశాల గ్రామం నుండి వై.సాయిప్రసాద్, కస్తూరిబా పాఠశాల నుండి జి దివ్య , తిరుమలగిరి నుండి పి.మనోజ్ లు ద్వితీయ స్థానం లో నిలిచి జిల్లా స్థాయి పోటీల్లో ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులకు మండల విద్యాధికారి శాంతయ్య చేతుల మీదుగా బహుమతులు ప్రధాన చేశారు.. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు దామెర శ్రీనివాసులు,మంగతాయమ్మ అన్నపూర్ణ, ఎం.జానయ్య, పి.సంజీవ్, హుస్సేన్, మహేష్ మరియు వివిధ పాఠశాలల సోషల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పలువురికి నివాళులర్పించిన ప్రభుత్వ విప్

నవ తెలంగాణ- నూతనకల్

ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచందర్ నాయక్ గురువారం సోంమ్లాతండా కు చెందిన మాజీ సర్పంచ్ జాటోత్అప్ప నాయక్ మాతృమూర్తి జటోత్ జాంకీ దశదినకర్మ కార్యక్రమానికి హాజరై నివాళులర్పించారు. మండలంలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బిక్కి శ్రీనాథ్ మాతృమూర్తి బిక్కీ పద్మ దశదినకర్మ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు హాజరై ఆమె చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి , పీఏసీఎస్ చైర్‌పర్సన్ నాగం జయసుధ, ఎంపీటీసీ పన్నాల రామమల్లారెడ్డి ,జిల్లా కార్యదర్శి కళ్లెం కృష్ణారెడ్డి, జిల్లా నాయకులు కట్లా మల్లారెడ్డి, మండల నాయకులు జటంగి గణేష్ యాదవ్ ,బత్తుల నాగమల్లు ,సామ ఉపేందర్ రెడ్డి ,దేవరకొండ సాయి, కొరివి గంగయ్య, బోలెద్దు నాగరాజు, బత్తుల వెంకటనర్సు, తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జి ఎంపీడీవోగారామచంద్రరావు

నవతెలంగాణ-కోదాడరూరల్

ఇన్‌చార్జి ఎంపీడీవోగా వివి.రామచంద్రరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న విజయశ్రీ పార్లమెంట్ ఎన్నికల నిమిత్తం జాజిరెడ్డిగూడెంకు బదిలీ చేశారు. ఈ సందర్భంగా రామచంద్రరావుకు ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య, జెడ్పీటీసీ మందలపు కృష్ణకుమారి శేషు, సర్పంచులు ఎంపీటీసీలు కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుడిబండ సర్పంచ్ అలివేలి మంగమ్మ, తొగర్రాయి సర్పంచ్ దొంగల లక్ష్మీనారాయణ, అడ్లూరి కాలనీ సర్పంచ్ తిరపయ్య తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-నూతనకల్

అనారోగ్యం బాధతో పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామ రెవిన్యూ శివారులో చోటుచేసుకుంది. ఎస్సై సిహెచ్.నరేష్ , కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ...గుడితండా గ్రామానికి చెందిన పాతులోతు శ్రీను (45) రెండేండ్లుగా కడుపునొప్పి, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. బుధవారం రాత్రి చిల్పకుంట్ల గ్రామ శివారులోని తాను కౌలు చేసే వ్యవసాయ భూమి వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. భార్య పాతులోతు మైలి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

3న జెడ్పీ సర్వ సభ్య సమావేశం

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ఈ నెల 3న జెడ్పీ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్టు సీఈఓ జి. సురేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 10.30 గంటలకు జిల్లా పరిషత్ మీటింగ్ హల్ లో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గుజ్జ దీపికా యుగేందర్‌రావు అధ్యక్షతన నిర్వహించే ఈ సమావేశానికి ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు సకాలంలో హాజరు కావాలని పేర్కొన్నారు.

ద్విచక్ర వాహనాల దొంగ అరెస్ట్

- 15 ద్విచక్ర వాహనాలు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ ప్రకాష్ యాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్

ద్విచక్ర వాహనాల దొంగ అరెస్టు అయిన సంఘటన పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తాలో గురువారం చోటుచేసుకుంది. పట్టణంలోని డీఎస్పీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ ప్రకాష్ యాదవ్ వివరాలను వెల్లడించారు. గరిడేపల్లి మండలం రంగాపురం గ్రామానికి చెందిన గండు ఆంజనేయులు మోటార్ సైకిళ్ళు చోరీ చేస్తున్నాడు. ఈ రెండేండ్ల నుండి కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో 9 మోటార్ సైకిళ్ళు, మునగాల పోలీసు స్టేషన్ పరిదిలో 1, నడిగూడెం పోలీసు స్టేషన్ పరిదిలో 1, అనంతగిరి పోలీసు స్టేషన్ పరిదిలో 2, హుజూర్‌నగర్ పోలీసు స్టేషన్ పరిదిలో 2, మొత్తం 15 మోటార్ సైకిళ్ళను దొంగిలించాడు. గురువారం ఉదయం ఆంజనేయులు గతంలో సూర్యాపేట రోడ్ ఎస్ఎస్ వైన్స్ షాపు



ముందు దొంగిలించిన పల్సర్ మోటార్ సైకిల్ పై కోదాడకు వచ్చి రంగా థియేటర్ చౌరస్తా వద్ద అనుమానాస్పదంగా కనిపించాడు. అక్కడి వాహనాలు తనిఖీ చేస్తున్న పట్టణ ఎస్ఐ రామాంజనేయులు , సిబ్బంది పట్టుకొని విచారించారు. అతనిపై కేసు నమోదుచేసి కోర్టులో హాజరు పరిచారు. డీఎస్పీ పర్యవేక్షణ లో ఈ కేసును ఛేదించిన పట్టణ సీఐ రాము, పట్టణ ఎస్ఐ రామాంజనేయులు, సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ బాల్తు శ్రీనివాసు, కానిస్టేబుల్స్ యల్లారెడ్డి, సతీష్ లను ఎస్పీ అభినందించినట్టు తెలిపారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

నతెలంగాణ-మునగాల

బీజేపీ ప్రభుత్వం కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నె ల 16 నిర్వహించే దేశవ్యాప్త కార్మికుల సమ్మె - గ్రామీణ భారత్ బంద్‌ను జయ ప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం రాంబాబు పిలుపు నిచ్చారు.గురువారం మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో బీసీ డబ్ల్యూ అనుబంధ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిపదేండ్లు అవుతున్న రైతుల కార్మిక వ ర్గ సమస్యలను పరిష్కరించలేదని విమర్శించారు. కార్మిక చ ట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో 4లే బర్ కోడ్ లను తెచ్చి కనీస వేతనాలు నిర్ణయించే విధానం సృష్టి పలికిందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరా జ్యం, భవన నిర్మాణ రంగం అధ్యక్షులు షేక్ దస్తగిరి, కార్యదర్శి నాగేంద్రబాబు, అల్లి నాగరాజు, కోల ఆంజనేయులు, సైదా, షబ్బీర్, రాజు, నాగరాజు, ఎల్లయ్య, రాంబాబు, రమణయ్య, వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు

ప్రాక్టికల్స్ పరీక్ష కేంద్రాల తనిఖీ

నవతెలంగాణ-తిరుమలగిరి



మండల కేంద్రంలో శ్రీ రాఘవేంద్ర ,ఉషశ్రీ ఒకేషనల్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్ ఒకేషనల్ ప్రాక్టికల్ పరీక్షలను గురువారం ఫ్లయింగ్ స్క్వాడ్ సభ్యులు గుంటిపల్లి శ్రీనివాస్, భగత్ సింగ్ ఆకస్మిక తనిఖీ చేశారు. కళాశాలలోని ప్రాక్టికల్స్ ల్యాబ్ గదులను తిరిగి పరీక్షలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సూపరింటెండెంట్లు నెల్లుట్ల రాజు, పాల బిందెల శ్రీనివాస్, డిపార్మెంట్ అధికారులు వీరయ్య జనార్దన్ రెడ్డి, రాఘవేంద్ర కళాశాల కరస్పాండెంట్ తీగుళ్ల శ్రీనివాస్,అధ్యాపకులు ప్రభాకర్, వీరన్న, సురేందర్, వేమన తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు

నవతెలంగాణ -కోదాడరూరల్

మున్సిపాలిటీ పరిధిలోని కొమరబండ గ్రామంలో వైఆర్‌జి కేర్ఎల్‌డబ్ల్యుఎస్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం గురువారం ఏర్పాటు చేశారు. హెచ్‌ఐవి పట్ల జాగ్రత్తగా ఉండాలని వైద్యాధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సుజాత, సి ఎల్ డబ్ల్యూ జైపాల్, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

5న 100 పడకల ఆసుపత్రికి భూమి పూజ

నవతెలంగాణ-తుంగతుర్తి

మండల కేంద్రంలో సామాజిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో 100 పడకల ఆసుపత్రికి ఈనెల 5వ తేదీన భూమి పూజ చేయనున్నట్టు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నిర్మల్ కుమార్ తెలిపారు. గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇప్పటికే భూమి పూజ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. రూ.45 కోట్లకు పైగా నిధులతో వంద పడకల ఆసుపత్రి నిర్మాణ ఏర్పాట్లు చేయడంతో పాటు నిధులు కూడా విడుదలయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మందుల సామేలు హాజరుకానున్నట్టు తెలిపారు. వంద పడకల ఆసుపత్రి ఏర్పాటు అయితే ఈ ప్రాంత ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందుతాయని తెలిపారు.

అల్పాహారం అందజేయడం అభినందనీయం

నవతెలంగాణ-అర్వపల్లి

పదవ తరగతి విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు స్టడీ అవర్‌లో అల్పాహారం అందజేయడం చాలా అభినందనీయమని ఎంఈఓ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలు నాయక్ అన్నారు. గురువారంమండల కేంద్రంలోని జాజిరెడ్డిగూడెం జిల్లా పరిషత్ పాఠశాల పదో తరగతి విద్యార్థులకు గ్రామానికి చెందిన దాసరి సోమన్న, కుంభం రాంమ్మూర్తి, ఎల్లంల కొమురెల్లి, కర్నాటి రంగయ్య, పద్మనాభ స్వామి, బింగి కృష్ణమూర్తి,కీర్తి వెంకటేశ్వర్లు, పిల్లల మర్రి సత్యనారాయణలు అల్పాహారం అందించేందుకు ముందుకు వచ్చారు. పరీక్షలు పూర్తయ్యే వరకు చేయూతనిస్తామని వారు తెలిపారు. దాతలను ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు

సర్పంచులు,వార్డు సభ్యులకు సన్మానం



నవతెలంగాణ- తిరుమలగిరి

మండల పరిధిలోని పలు గ్రామాల సర్పంచులను గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎంపీపీ నెమరుగో మ్ముల స్నేహలత, జడ్పిటిసి దుపటి అంజలి రవీందర్ మాట్లాడుతూ సర్పంచ్ లు తమ ఐదు సంవత్సరాల కాలంలో గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం ప్రజల కోసమే పని చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మండలంలోని కొట్యా తండా గ్రామపంచాయతీ సర్పంచ్ దరావత్ హైమావతి రామోజీని గురువారంమండల పరిషత్ కార్యాలయంలో అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ హైమావతి రామోజీ మాట్లాడుతూ తాను గత ఐదు సంవత్సరాలుగా నూతనంగా ఏర్పడ్డ కోట్యా తండాకు సర్పంచ్ గా గెలిచిన తన కాలంలో గ్రామాభివృద్ధికి ఎంతో కృషి చేశానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమరుగోముల స్నేహలత, జడ్పిటిసి దూపటి అంజలి రవీందర్, ఎంపీడీవో ఉమేష్ చారి, ఎంపిటిసి ధరావత్ జమ్మిలాల్ తోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

గరిడేపల్లి : మండలంలోని రానియిగూడెం



గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్, వార్డు సభ్యులను గురువారం సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ దోసపాటి స్వరూపం బిక్షం మాట్లాడుతూ తమ తుది శ్వాస వరకు రానియిగూడెం గ్రామ అభివృద్ధి కోసం పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాచమల్ల రామస్వామి ,పంచాయతీ కార్యదర్శి సుధీర్ వార్డ్ నెంబర్లు ,కో ఆప్షన్ నెంబర్లు, ఎంపీటీసీ సందీప్ గుండు రామాంజి ఉప సర్పంచ్ గుండు వీరప్రసాద్ సైదమ్మ వీరబాబు ,పరమేష్ ,మంగమ్మ, వీరయ్య ,నాగమణి, హైమావతి, శివ, బిక్షం ,సుజాత ,గురవయ్య ,సుమతి పాల్గొన్నారు.



నూతనకల్ : మండలంలోని ఎర్రపహాడ్, పెదనెమిల గ్రామాలకు చెందిన సర్పంచులను,వార్డు సభ్యులను గురువారం ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాల్లో గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచులు గుర్రం సత్యనారాయణ, మరాటి రామస్వామిలు మాట్లాడుతూ ప్రజా సేవ చేసే అవకాశం తమకు ఐదేండ్లు కలిగినందుకు అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచులు ఇరుగు లక్ష్మమ్మ వీరస్వామి, ఐతరాజు మధు,వార్డ్ సభ్యులు నారగాని యాకస్వామి,శీలం నారాయణ,సోమయ్య, మణెమ్మ సుధాకర్,సురకంటి లావణ్య,సోమిరెడ్డి మల్లారెడ్డి, స్వప్న, ఝాన్సీ,పురం శ్రావణ్, గుర్రం వెంకన్నకోట రామ తార, చిప్పలపల్లి



రాంబాబు,అనిల్, జనార్ధన్,శంకర్ పాల్గొన్నారు.

చిలుకూరు : మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులను గురువారం ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య , జెడ్పీటీసీ బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు ఎంపీడీవో ఈదయ్య ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యలను పరిష్కరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాలను అభివృద్ధి చేశామనానరు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

అర్వపల్లి : అర్వపల్లి గ్రామ సర్పంచ్ భైరబోయిన సునీతా రామలింగయ్య వార్డు సభ్యులను గురువారం జెడ్పీటీసీదావల వీరప్రసాద్‌యాదవ్, ఎంపీటీసీ బీఆర్ఎస్ నాయకులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పులిచెర్ల ప్రభాకర్ వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి మాగి నాగయ్య ,దేవాలయ చైర్మెన్ చిల్లంచర్ల విద్యాసాగర్ ,నాయకులు కనుక శ్రీనివాస్ , కడారి నరేష్ ,జిల్లా కిరణ్ కుమార్ ,నాగరాజు ,ఉషయ్య రాంబాబు పార్టీ నాయకులు పాల్గొన్నారు .

రైతాంగానికి ఎలాంటి ప్రయోజనం లేని బడ్జెట్

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



పార్లమెంట్ లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ రైతాంగానికి ఎలాంటి భరోసా ఇవ్వలేదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో విమర్శించారు. ఇది ముమ్మాటికి రైతు వ్యతిరేక బడ్జెట్ అని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ వ్యవసాయానికి నిధులు పెంచలేదని తెలిపారు. రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ఊసే లేదని పేర్కొన్నారు. వ్యవసాయ అనుబంధరంగాలకు ప్రాధాన్యత ఇవ్వలేదని ఆవేదన వ్యక్తంచేశారు. బడా కార్పొరేట్ శక్తులకు ఈ బడ్జెట్ లో రాయితీలు కల్పించారని తెలిపారు. ఢిల్లీలో రైతాంగం ఏడాది పాటు చేసిన పోరాటం సందర్భంగా ఇచ్చిన హామీలను ఈ బడ్జెట్ లో ప్రస్తావన లేకపోవడం దుర్మార్గమని పేర్కొన్నారు.

వ్యవసాయ కార్మికుల సంక్షేమాన్ని గాలికి వదిలిన బడ్జెట్

- వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు

నవతెలంగాణ-సూర్యాపేట



గ్రామీణ వ్యవసాయ కార్మికులకు సంక్షేమాన్ని కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా విస్మరించిందని 2047 నాటికి సామాజిక ఆర్థిక అసమానతలను పూర్తిగా నిర్మూలిస్తామని సంవత్సరానికి రెండు కోట్ల ఇండ్లను ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద నిర్మించి పేదలకు ఇస్తామని పార్లమెంట్లో నిర్మల సీతారామన్ చేసిన ప్రకటన హస్యాస్పదంగా ఉందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు అన్నారు. వ్యవసాయ కార్మికుల సంక్షేమం కోసం సమగ్ర చట్టాన్ని పార్లమెంటులో తీసుకురావాలని గ్రామీణ ఉపాధి హామీ పనులను పట్టణ ప్రాంతాల విస్తరణకు వందరోజుల పనిని రెండు వందల రోజులకు పెంచి రోజు కూలి 600 రూపాయలు ఇవ్వడం కోసం అదనపు నిధులను కేటాయించాలని కోరుతున్న డిమాండ్ ను పట్టించుకోవడం ఆందోళన కలిగిస్తుందన్నారు. పెద్ద పెద్ద కార్పొరేట్ సంస్థలకు రాయితీలను ప్రతిపాదించిన సీతారామన్ రైతులకు పేదల పెన్షన్లు రేషన్ షాపుల కిచ్చి సబ్సిడీ ఆహార ధాన్యాలను తగ్గించడం సిగ్గుచేటని పేర్కొన్నారు. వలస కార్మికుల నియంత్ర ఉచిత విద్య వైద్యం మెరుగుపరచడానికి మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వ ఇంటర్ డిగ్రీ కళాశాల విద్యార్థులకు విస్తరింపజేయాలని ప్రతిపాదనను ఆర్థిక శాఖ మంత్రి పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. ప్రైవేటు విద్యా ఉపాధి రంగాలలో రాజ్యాంగబద్ధ రిజర్వేషన్లు అమలు చేయకుండా సామాజిక అసమానతులను ఆర్థికస్మానితులను ఏవిధంగా తగ్గించడానికి అవకాశం ఉందో దేశ ప్రజలకు వివరణ ఇవ్వాలని కోరారు.

ఇది పూర్తిగా ఎన్నికల బడ్జెట్

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాదివెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేట



కేంద్ర ప్రభుత్వం 2024-,2025 కోసం ప్రవేశ పెట్టిన వార్షిక బడ్జెట్ పూర్తి గా ఎన్నికల స్టంట్ తప్ప ప్రజలకు ఒరిగిందేమీలేదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు తెలిపారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన వార్షిక బడ్జెట్ ప్రజలను మభ్య పెట్టి ఎన్నికల్లో లబ్ది పొందే విధంగా ఉందని ఆయన విమర్శించారు. నిరుద్యోగం, ఉపాధి కల్పనా, ప్రజలకు ఆదాయ మార్గాలు, విద్య వైద్యం కోసం ప్రత్యేక కేటాయింపులు లేక పోవడం అన్యాయమన్నారు.రామ మందిర నిర్మాణము కోసం వేల కోట్ల రూపాయలు విరాళాలు సేకరించిన మోడీ ప్రభుత్వము ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు కొత్తగా తీసుకొన్న చర్యలు లేకపోవడం బాధాకరం అని నెమ్మాది విమర్శించారు.గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పన ఊసే లేక పోవడం మోడీ కె చెల్లిందన్నారు.

కనీస మద్దతు ధర చట్టాన్ని అమలు చేయాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

కనీస మద్దతు ధర చట్టాన్ని అమలు చేయాలని రాష్ట్ర వైద్య సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ రైతులకు కనీసం మద్దతు ధర పెంచుతున్నామని బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా లోక్ సభలో తెలియజేసినప్పటికీ దాని వల్ల రైతులకు ఒరిగిందేమీ లేదని, వరుసగా రెండుసార్లు బడ్జెట్ ప్రవేశపెట్టినప్పటికీ రైతులకు మాత్రం మద్దతు ధర చట్టం లభించలేదని పేర్కొన్నారు. రైతులు పెట్టిన పెట్టుబడులకు 50 శాతం అదనంగా కలిపి కనీసం మద్దతు ధర ప్రకటించాలని పేర్కొన్నారు. దేశంలో ఒక్క పూట మాత్రమే తిండి తిని జీవించే కోట్లాదిమంది పేదలు ఉన్నారని, ఆ విషయాన్ని ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవడం లేదని పేర్కొన్నారు. కేంద్ర ఆర్థిక విధానాలు పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉన్నాయని విమర్శించారు.

తెగుళ్ల సమగ్ర సస్యరక్షణకు సూచనలు

నవతెలంగాణ -కోదాడరూరల్

మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలో వివిధ రకాల పురుగులు తెగుళ్ల సమగ్ర సస్యరక్షణపై రైతులకు మండల వ్యవసాయ అధికారిణి రజని, వ్యవసాయ విస్తరణ అధికారి మహేశ్ పలు సూచనలు చేశారు. గురువారం రైతుల పొలాలను సందర్శించి మాట్లాడారు. రైతులు తెగులు ఉధృతి గమనించి సరైన సమయంలో సస్యరక్షణ చర్యలు చేపట్టాల్సిందిగా సూచించారు. ఆకు చుట్టు పురుగు నివారణకు క్లోరిఫైరీఫాస్ 50 ఇసీ లేదా క్వినాల్ ఫాస్ 2 ఎంఎల్ లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి.మొగి పురుగు నివారణకు కార్టప్ హైడ్రోక్లోరైడ్ ఎకరానికి 8 కిలోలు గుళికలు లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 0.4శాతం గుళికలు ఎకరానికి నాలుగు కేజీలు వాడుకోవాలి లేదా ఎసిఫేట్ ఫ్లస్ ఇమిడక్లోప్రిడ్ 300 గ్రాములు ఎకరానికి పిచికారి చేసుకోవలెను లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 0.3 ఎం ఎల్ లెటర్ నెటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు, పాల్గొన్నారు.

సాగర్ నీటితో చెరువులు నింపాలి

నవతెలంగాణ-మునగాల

నాగార్జునసాగర్ ఎడమ కాలువ పై వున్న ఎత్తిపోతల పథకాల ద్వారా చెరు వులు,కుంటలను నింపాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్ 32 కొక్కిరేణి లిఫ్టు చైర్మెన్ మేదరమెట్ల వెం కటేశ్వరరావు కోరారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సాగర్ ఎడమ కాలువ పరిధిలో 52 లిఫ్టులు ఉన్నాయని, ఈ వేసవిలో లిఫ్టుల ద్వా రా ప్రజలకు తాగునీరు అందించాలని సూచించారు. ఎడమ కాలువ పరిధి లోని లిఫ్టుల ద్వారానీటిని విడుదల చే సి చెరువులు, కుంటలు నింపి భూగర్భ జలాలు పెరిగే విధంగా కృషి చేయాలని కోరారు. లేనియెడల పార్టీరై తు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

టీబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పుల్లయ్యకు పితృవియోగం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల పరిధిలోని లింగాల గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చలిగంటి పుల్లయ్య తండ్రిరామయ్య(88) మృతిచెందారు. ఈ సందర్భంగా పలువురు పాత్రికేయులు, ప్రజాప్రతినిధులు, అధికారులు గురువారం రాములు మృతదేహాన్ని సందర్శించి నివాళు లు అర్పించారు. నివాళులర్పించిన వారిలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రణపంగ కృష్ణ, పాత్రికేయులు ధనియాకుల వెంకటేశ్వర్లు, వగ్గు సోమన్న, చెరుకుపల్లి నాగేశ్వరరావు, పాలకురి రవికుమార్, కొలిపాక వంశీకృష్ణ, కీర్తి యలమంచయ్య, సయ్యద్, జయరామకృష్ణ, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) నుంచి వెంకటరెడ్డి సస్పెన్షన్

నవతెలంగాణ-మునగాల

సీపీఐ(ఎం) నాయకులు నారాయణగూడెం గ్రామ శాఖ సభ్యులు గోపిరెడ్డి వెంకటరెడ్డిని పార్టీనుంచి సస్పెండ్‌చేస్తున్నట్లు ఆ పార్టీ మండల కార్యదర్శి చందా చంద్రయ్య తెలిపారు.గురువారం నారాయణగూడెంలో గ్రామశాఖ సమావేశం నిర్వహించారు. పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్న కారణంగా ఆయనను పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు.

గుర్తు తెలియని వాహనం ఢీ కొని వ్యక్తి మృతి

నవతెలంగాణ-చివ్వేంల

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం అర్ధరాత్రి మండల పరిధిలోని అక్కలదేవి గూడెం గ్రామ శివారులో చోటు చేసుకుంది. ఎస్ఐ వెంకటరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం బుధవారం అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. మృతదేహాన్ని సూర్యాపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మరణించిన వ్యక్తి ఆచూకీ తెలిసినవారు చివ్వేంల పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని పేర్కొన్నారు.

సీఎం, మంత్రులని కలసిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



నవతెలంగాణ-ఆలేరుటౌన్

రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి లని, సెక్రటేరియట్‌లో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వారి వారి ఛాంబర్ లలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులపై, పలుసమస్యల పరిష్కారం కోసం చర్చించారు. ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కోరినట్లు తెలిపారు.

ప్రభుత్వ పథకాల అమలుపై ప్రచారం

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు తీరును ప్రచారం చేసేందుకు కళాకారులు ప్రదర్శనలు చేస్తున్నారు. గురువారం మండల కేంద్రంలో కమ్యూనిటీ హాల్ వద్ద కళా ప్రదర్శనలు ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు తప్పకుండా అమలు చేస్తారని కళారూపాల ద్వారా వివరించారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఆరోగ్యశ్రీ పెంపు వంటి పథకాలు ప్రవేశపెట్టినట్లు వివరించారు. ఈ కళాప్రదర్శనలో కళాకారులు గుండెల లింగస్వామి, భూపతి సిద్దులు, బోయపల్లి రంగయ్య, వడ్డె శంకర్, బోనాల నరేందర్, మైసోళ్ల సురేష్, పాశం రాములు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో బెల్ట్ షాపులను ఎత్తివేయాలి

- ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి

నవతెలంగాణ-భువనగిరి

రాష్ట్రంలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించి వెంటనే ఎత్తివేయాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి డిమాండ్ చేశారు. గురువారం భువనగిరిలో ఐద్వా ఆఫీస్ బేరర్ల సమావేశం అవారు రామేశ్వరి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో లక్షకు పైగా బెల్ట్ షాపులు ఉన్నాయన్నారు. దీనివల్ల పేద కుటుంబాలు సంపాదించిన సంపాదన లో 70 శాతం మద్యాని కె ఖర్చు చేస్తున్నారు దీనివల్ల ఆర్థికంగా నష్టపోతున్నారని తెలిపారు. ప్రతి ఊర్లో కిరాణా షాపుల్లో కిల్లి షాపుల్లో విచ్చలవిడిగా మద్యాన్ని అమ్ముతున్నారన్నారు. మద్యం తాగి



అనేకమంది చనిపోతున్నారు అని ఆవేదన చెందారు. నూటికి 35 శాతం మంది మహిళలు ఒంటరి మహిళలుగా ఉన్నారని అన్నారు. వారి పిల్లల చదువు బాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలని అన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు బాగా పెరిగాయన్నారు. వీటిని అరికట్టడంలో బిజెపి ప్రభుత్వం విఫలమైందని అన్నారు. మరోపక్క గ్రామీణ ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నారు ఉపాధి హామీ పథకం ద్వారా రోజు కూలి 600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంవత్సరానికి 100 రోజుల పని కల్పించాలని మరియు ఉపాధి హామీ చట్టాన్ని పట్టణ ప్రాంతాలకు విస్తరింప చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఇండ్లు ఇండ్ల స్థలాలు లేనివారికి ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని , రేషన్ కార్డులు వృద్ధాప్య పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు కొండమడుగు నాగమణి జిల్లా కోశాధికారి కల్లూరి నాగమణి పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ఆర్యవైశ్యుల సన్మానం



నవతెలంగాణ-రాజపేట

పట్టణ ఆర్యవైశ్యులు గురువారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను కలిసి శాలువాతో సత్కరించారు. ఈనెల 14న శ్రీ రామకృష్ణ సాయి మందిర వార్షికోత్సవానికి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలోరాజపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, ఉపసర్పంచి మాజీ ఉపసర్పంచి బెజుగం రాజేశ్వర్, రాజపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్, యువజన విభాగమ అధ్యక్షులు నంగునూరు రాజు, రాజపేట మండల ఆర్యవైశ్య సంఘం కోశాధికారి గంగిశెట్టి రాజు, రాజపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి పెద్ది సంతోష్ కుమార్, మార్త జగదీశ్వర్, ఉప్పల శ్రీనివాసులు, బెజుగం శ్రీనివాసులు, నాళ్ల శేఖర్ తదితరులున్నారు. ఆలయ వార్షికోత్సవ పూజ కార్యక్రమానికి హాజరై తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపిన జిట్ట

నవతెలంగాణ-భువనగిరిరూరల్

అసెంబ్లీ స్పీకర్ సమక్షంలో గజ్వేల్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కి బీఆర్ఎస్ నాయకులు, తెలంగాణ ఉద్యమ నాయకుడు జిట్టా బాలకృష్ణ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

అనారోగ్యంతో సీనియర్ జర్నలిస్టు మృతి

నవతెలంగాణ-ఆలేరుటౌను



30 ఏండ్లుగా వివిధ పత్రికలలో జర్నలిస్టుగా పనిచేసిన కర్రే రాములు(60) అనారోగ్యంతో హైదరాబాదులోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో గురువారం తెల్లవారుజామున మృతి చెందారు. మృతుడికి భార్య కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. రాములు మృతి పట్ల పలువురు జర్నలిస్టులు, రాజకీయ, పట్టణ ప్రముఖులు వ్యాపారవేత్తలు సంతాపం తెలియజేశారు. సాయంత్రం రాములు వ్యవసాయ క్షేత్రం వద్ద అంత్యక్రియలు జరిగాయి.

త్రిబుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్చాలంటూ వినతి



నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని వర్కట్ పల్లి, గోకారం గ్రామాల రైతులు ఆయా గ్రామాల మీదుగా వెళుతున్న రీజనల్ రింగ్ రోడ్డుకు భూములు కోల్పోకుండా అలైన్మెంట్ మార్చాలంటూ.. ఎమ్మెల్సీ కోదండరాంను హైదరాబాద్‌లో కలిసి గురువారం వినతి పత్రం అందజేశారు. వారి వెంట రాష్ట్ర యువజన సమితి అధ్యక్షుడు సలీం పాషా, విద్యార్థి జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు అరుణ్ కుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచులకు ఆత్మీయ వీడ్కోలు

నవతెలంగాణ-గుండాల



పదవీ కాలం పూర్తి చేసుకున్న అన్ని గ్రామాల సర్పంచులకు మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ తాండ్ర అమరావతి అధ్యక్షతన ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ జి శ్రీనివాసులుతో కలిసి ఆమె సర్పంచులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎండీ ఖలీల్,వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్ రెడ్డి,తహశీల్దార్ జల కుమారి,ఎంపీఓ జనార్ధన్ రెడ్డి,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు దార సైదులు సర్పంచులు భాసిరెడ్డి, డెన్నిస్ రెడ్డి, భిక్షమమ్మ, సంధ్య రాధిక, విజితా రెడ్డి, శ్రీనివాస్, రేఖ, మల్లేష్, గాయత్రి, భిక్షమయ్య, అబ్బులు, హేమలత, బాలకృష్ణ ఎంపీటీసీలు శ్రీశైలం, సుశీల, నరేష్, మహేష్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సర్నేని గూడెంలో పశు వైద్యశిబిరం

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని సర్నేని గూడెం గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గురువారం పశువులకు ఉచిత గర్భకోశ పరీక్ష, చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎల్డిపి ఈఓ శ్రీనివాస్ రెడ్డి అకస్మికంగా పశు వైద్య శిబిరాన్ని సందర్శించి పరిశీలించారు. గ్రామ రైతులకు చెందిన 50 పశువులను పరీక్షించి, సమస్యలను గుర్తించి నివారణకు అవసరమైన వైద్యం అందించారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట ఏడి సంజీవరావు, మండల పశు వైద్యాధికారి శ్రీధర్ రెడ్డి, జె బి ఓ శ్రీనివాస్, విఎల్ఓ యాదయ్య భాను ప్రసాద్, సూపర్వైజర్ మర్రి మహేష్, గోపాల మిత్ర కనకల మల్లేష్, రైతులు ఇటుకల మల్లారెడ్డి, చింతల అనిల్ రెడ్డి తదితర పాల్గొన్నారు.

ఎంపీ టికెట్ కోరుతూ డాక్టర్ నగేష్ దరఖాస్తు



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఎంపీ అభ్యర్థుల ఎన్నిక ప్రక్రియలో భాగంగా తెలంగాణ పీసీసీ ఆదేశాల మేరకు పోటీకి ఆసక్తి కలిగిన అభ్యర్థులను దరఖాస్తు చేసుకోవాలని ఆదేశించిన సందర్భంగా, భువనగిరి లోక్‌సభ నియోజకవర్గానికి అభ్యర్థిగా, ఆలేరు మాజీ ఎమ్మెల్యే జడ్పీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ కుడుదుల నగేష్ భువనగిరి పార్లమెంటు స్థానానికి దరఖాస్తు చేసుకున్నారు.

దేశవ్యాప్త సమ్మెను యప్రదం చేయండి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు



నవతెలంగాణ-భువనగిరి

ఈనెల 16వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అన్నారు. గురువారం భువనగిరిలోని సుందరయ్య భవనంలో భువనగిరి పట్టణ మున్సిపల్ కాంటాక్ట్ కార్మికుల ముఖ్య సమావేశం కొండయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు విధానాలను ఎండగడుతూ దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో జరిగే సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు చెప్పడానికి చూస్తూ కార్మిక వర్గాన్ని బానిసలుగా చేయడానికి ప్రయత్నం చేస్తున్నా విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం పెద్ద ఎత్తున సమ్మెలో పాల్గొనాలని వారు అన్నారు ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ నాయకులు యాదగిరి, నరసింహ, సుదర్శన్, సంతోష్, ఐలయ్య గణేష్ పాల్గొన్నారు.

భువనగిరి రూరల్:

కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలపై చేస్తున్న దాడికి వ్యతిరేకంగా కార్మిక సంఘాలు అఖిలపక్ష సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో జరుగుతున్న దేశవ్యాప్త సమ్మె ను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు అన్నారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు పిడి గారికి పీడీకి సమ్మె నోటీసు ఇచ్చి, భువనగిరి పట్టణంలో ఉన్న ఐసిడిఎస్ కార్యాలయం వద్ద వర్కర్స్ సెక్టార్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ ప్రభుత్వం దేశంలో ఉన్న కార్పొరేట్ శక్తులకు అంబానీ ఆదానికి దేశ సంపదను కుదువపెట్టి ప్రభుత్వ స్కీములుగా ఉన్న ఐసిడిఎస్ ను ఇతర స్కీం లను రద్దు చేయడానికి చూస్తున్నదని ఇప్పటికే బడ్జెట్లో కోత పెట్టిందని ఐసిడిఎస్ సంస్థలో స్కీం లో దేశంలో ఉన్న అనేకమంది పేద మధ్యతరగతి ప్రజలు లబ్ధిదారులుగా ఉన్నారని దీనితోపాటు పని చేస్తున్న అంగన్వాడీ



హెల్పర్స్ అండ్ వర్కర్స్ ను అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ పై అదనపు భారాలు మోపుతూ లేక నూతన జీవోలు తీసుకొస్తూ ఉద్యోగ భద్రత లేకుండా చేస్తున్నదని ఇలాంటి విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ ఇతర కార్మిక వర్గం పాల్గొనాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమాకుమారి, నాయకులు పద్మ, శామల, సత్యలక్ష్మి సరోజ, ధనమ్మ లు పాల్గొన్నారు.

మీడియాను ఆశ్రయించిన గెస్ట్ లెక్చరర్లు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

తమకు అన్యాయం జరుగుతోందంటూ 15 మంది గెస్ట్ లెక్చరర్లు మీడియాను ఆశ్రయించారు. గత విద్యా సంవత్సరంలో హైకోర్టు అనుమతితో జిల్లాలో 39 మంది గెస్ట్‌లెక్చరర్‌లు విధుల్లో చేరగా కేవలం 24 మందికి మాత్రమే జీతాలు వస్తున్నాయనీ, మిగితా 15 మందికి గత 6 నెలలుగా జీతాలు రావట్లేదని, అసలు వారి పేర్లే లిస్ట్‌లో లేవని బోర్డు అఫ్ ఇంటర్ మీడియట్ ఆర్జేడీ చెప్పడంతో.. ఆ 15 మంది అయోమయంలో పడ్డారు. గత నెల రోజులుగా బోర్డు చుట్టూ తిరిగినా ప్రయోజనం లేకపోవడంతో మీడియా ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళాలని భావించినట్టు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ రోజు నుండి మొదలైన ఇంటర్ ప్రాక్టికల్ ఎగ్జామ్స్ కు గాను వారికి ఎక్సమినర్ డ్యూటీ వేస్తూ ఆర్డర్స్ వచ్చినప్పటికి దానిని నిలిపి వేసి వారిని కాలేజీ ప్రాంగానంలోకి కూడా రాకుండా చూడాలని ఆయా కళాశాలల ప్రిన్సిపాల్ లకు ఆర్ జె డి ఆదేశాలు జారిచేయడం దారుణమనారు. ముఖ్యమంత్రి ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని గెస్ట్ లెక్చరర్‌లు వేడుకుంటున్నారు. గత 6 నెలలుగా జీతాలు లేకున్నా సేవలందిస్తున్న గెస్ట్ లెక్చరర్‌లను ఆదుకోవాలని కోరారు.

రోడ్డు ఇలా.. ప్రయాణించడం ఎలా ?

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం



మండలంలోని గుడిమల్కాపురం-కోతులాపురం గ్రామాల మధ్య రోడ్డు పెద్దపెద్ద గుంతలు పడి అతి ప్రమాదకరంగా మారిందని ఈ రోడ్డుపై ప్రయాణించేది ఎలా అని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సర్వేల్ గ్రామం నుండి గుడిమల్కాపూర్ వరకు గల రోడ్డుపై పెద్ద గుంతలు పూడ్చేందుకు ప్యాచ్ వర్క్ మంజూరయింది. ఈ రోడ్డు గుడిమల్కాపూర్ వరకు వేసేది ఉండగా అల్లందేవిచెరువు వరకు రోడ్డు వేయగానే 2023 లో జరిగిన శాసనసభ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఎన్నికలు పూర్తి అయి రెండు నెలలు గడుస్తున్న మంజూరి అయిన ప్యాచ్ వర్క్ పనులను చేయడం లేదు.దీంతో గుడిమల్కాపురం నుంచి కోతుల పురం వరకు గుడిమల్కాపూర్ వరకు వేయాల్సిన రోడ్డు ఇంకా వేయకుండా మిగిలిపోయి ఉంది. చిన్నవిగా ఉన్న గుంతలు కాస్త పెద్దవిగా అయ్యాయి ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే ప్రమాదకరంగా ఉందని పలువురు ప్రయాణికులు వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కంకర తేలిన ఈ గుంతలపై ఎప్పుడు బండ్లు స్లిప్పు అయిపోతాయోనని భయపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు గాని, ఎమ్మెల్యే గాని చొరవ తీసుకొని రోడ్డు మరమ్మతు పనులను వెంటనే పూర్తి చేయించాలని కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదాల్లో ఏడాదికి 1.68 లక్షల మరణాలు

- డీటీఓ గంట రవీందర్



నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

రోడ్డు ప్రమాదాలల్లో ప్రతి సంవత్సరం సుమారు 1.68 లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారని జిల్లా రవాణా అధికారి గంట రవీందర్ అన్నారు. చౌటుప్పల్ పట్టణ కేంద్రం ట్రినిటీ హైస్కూల్లో రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా పాఠశాల విద్యార్థులకు గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల కారణంగా 1.68 లక్షల మంది చనిపోగా 4 లక్షల మంది అంగవైకల్యం బారిన పడుతున్నారని పోలీస్ రికార్డు చెబుతుందన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్, త్రిబుల్ రైడింగ్, అతివేగం ద్వారా జరుగుతున్నాయని విద్యార్థులకు అవగాహన కల్పించారు. వీటిపైన తల్లిదండ్రులు విద్యార్థులపైన ప్రత్యేక శ్రద్ధ పెట్టి పిల్లలకు ఆహ్వానం కల్పించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కేవీబీ కృష్ణారావు, ప్రిన్సిపల్ మంజుల, సందీప్, మహేష్, కరుణాకర్, అనుష తదితరులు పాల్గొన్నారు

వివాహిత అదృశ్యం

నవతెలంగాణ-భువనగిరి రూరల్



మండలానికి చెందిన ఓ వివాహిత అదృశ్యం ఆయన ఘటన గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భువనగిరి మండలం రాయగిరి పరిధిలోని మాసుకుంట గ్రామానికి చెందిన పోతరాజు లావణ్య(40) జనవరి 30న రాత్రి భర్త స్వామి త్రాగి వచ్చి ఇబ్బంది పెట్టాడని, తెల్లవారుజామున ఇంట్లో నుండి వెళ్లిపోయిందని, ఆమె ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు చుట్టుపక్కల, బంధువుల ఇండ్లలో ఆరా తీసారు. ఎక్కడా ఆమె ఆచూకీ దొరక్కపోవడంతో ఆమె తమ్ముడు రత్నపురం సుమన్ భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. అతని పిర్యాధు నిమిత్తం మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినట్లు భువనగిరి రూరల్ ఎస్సై వి సంతోష్ కుమార్ తెలిపారు. తప్పిపోయిన వ్యక్తి చామన ఛాయా రంగు కలిగి ఎత్తు 5 అడుగులు కలిగి ఉంటుంది. ఇంట్లో నుండి బయటకు వెళ్ళేటపుడు నలుపు ఆకుపచ్చ రంగు కల్గిన చీర, ఆకుపచ్చ జాకెట్ ధరించిందని, ఈ వ్యక్తి ఆచూకీ వివరాలు ఎవరికైనా తెలిస్తే భువనగిరి రూరల్ యస్ఐ నెంబర్-8712662472, భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్-8712662733 గల నెంబర్లను సంప్రదించాలని కోరారు.

దివీస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత వైద్యశిబిరం



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు గురువారం దివీస్ లాబోరేటరీస్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివకుమార్ ప్రారంభించారు. డాక్టర్ జయంత్‌కుమార్ విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు పంపిణీచేశారు. అనంతరం 379 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, పాదరక్షలను ప్రధానోపాధ్యాయులు శివకుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రసాద్‌రావు, దివీస్ సీఎస్ఆర్ ఇన్‌ఛార్జీ వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ పాల్గొన్నారు.

కేసీఆర్‌కు జిట్టా శుభాకాంక్షలు

నవతెలంగాణ-భువనగిరి

అసెంబ్లీ స్పీకర్ సమక్షంలో గజ్వేల్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కి పుష్పగుచ్చం అందజేసి తెలంగాణ ఉద్యమ, బిఆర్ఎస్ నాయకులు జిట్టా బాలక్రిష్ణా రెడ్డి శుభాకాంక్షలు గురువారం తెలిపారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట బీర్ల నిలయం గురువారం బూడిద నాగరాజు ఆధ్వర్యంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు కానుగు బాలరాజ్ గౌడ్, యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ సుధా హేమేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యాదగిరిగుట్ట మాజీ ఉపసర్పంచ్ భరత్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి ఆకుల గణేష్, బరిగే రామచందర్, యముడాల వెంకటేష్, దండ్ల రాజు, ములుగు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ భూముల పరిరక్షణ పోరాట కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-రామన్నపేట

వక్ఫ్ బోర్డు భూముల పరిరక్షణ కమిటీ జిల్లా కమిటి సభ్యులుగా రామన్నపేట పట్టణానికి చెందిన కందుల హనుమంతును ఎన్నుకొని ఈ మేరకు గురువారం కమిటీ జిల్లా కన్వీనర్ ఎంఎ ఇక్బాల్ ఈ మేరకు ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా పోరాట కమిటీ సభ్యులుగా ఎన్నికైనందుకు ఆవాజ్ జిల్లా కార్యదర్శి మిర్ ఖాజాఅలి, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం అభినందనలు తెలిపారు.

10వ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్‌వన్ బుక్స్ పంపిణీ

నవతెలంగాణ-భువనగిరిరూరల్



మండల పరిధిలోని రామచంద్రపురం గ్రామంలో యువకులకు క్రికెట్ కిట్, 10వ తరగతి విద్యార్థులకు భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లా తేజ ఆల్ ఇన్ వన్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శరీరక,మానసిక ధృఢత్వాన్ని పెంపొందిస్థాయన్నారు. ఇటీవల ఆటో కార్మికుడు చింతల జాంగిర్ రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ ఇంట్లో విశ్రాంతి తీసుకుంటుండడంతో అతన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు ఎడమ పెంటయ్య, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షులు భువనగిరి ఉపేందర్, నాయకులు కొండోజు సాయి, ఉగ్గి దుర్గా ప్రసాద్, సురుపంగ దినేష్, కంసాని నవీన్, ఉదయ్, ప్రవీణ్, కిరణ్, మనోజ్, బాబు, మధు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మిత్రుని కుటుంబానికి రూ.1.2 లక్షల ఆర్థిక సాయం



నవతెలంగాణ-రాజాపేట

మండల పరిధిలోని రఘునాథపురం గ్రామానికి చెందిన కాసోజు శంకరాచారి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. మృతుని కుటుంబాన్ని అతని స్కూల్ ఫ్రెండ్స్ గురువారం పరామర్శించి ఆర్థిక సాయం చేశారు. 80 మంది తోటి స్నేహితులు తలో చేయి వేసి రూ.1,20,000 లను అందజేశారు. మృతుని ఇద్దరు పిల్లలకు చెరొక రూ.60 వేల చొప్పున ఫిక్స్ డిపాజిట్ చేసి చెక్కులను అందజేశారు. తమ ఎస్ఎస్సి బ్యాచ్ ఒకే కుటుంబం సభ్యులుగా కొనసాగుతామని సుఖ, దుఃఖాలలో కలసి పాలుపంచుకుంటామని తెలిపారు. చిన్నప్పుడు పాఠశాలలో కలసి చదువుకొని 27 సంవత్సరాలు కావస్తున్నా తోటి స్నేహితుడు ఆపదలో ఉండగా తమ వంతు తోచిన సహాయ సహకార అందించడం గొప్ప విషయం అన్నారు.

పార్లమెంటు అభ్యర్థిత్వం కోరుతూ చామల దరఖాస్తు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిత్వం కోరుతూ గురువారం టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డి తన అనుచరులతో కలిసి గాంధీభవన్‌లో దరఖాస్తును అందజేశారు. తన వెంట టీపీసీసీ అధికార ప్రతినిధులు భవాని రెడ్డి, సుధీర్ రెడ్డి, ఇన్సూరెన్స్ చైర్మెన్ పవన్ మల్లాడి, టీపీసీసీ మీడియా కోఆర్డినేటర్ వచన్, శ్రీకాంత్ యాదవ్ ఉన్నారు.

సంఘమిత్ర సేవా సమితి బెంచీల పంపిణీ



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు ఎస్సీ కాలనీలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు కూర్చోడానికి స్కూల్ బెంచులను గురువారం సంఘమిత్ర సేవాసమితి వ్యవస్థాపకులు బొట్ల సంపత్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లలకు పునాది అయినటువంటి ప్రాథమిక పాఠశాలలో మెరుగైన సదుపాయాలు, నాణ్యత కలిగిన చదువు అందించ గలిగితే, పిల్లలకు సరైన భవిష్యత్తు ఇవ్వగలుగుతాం అని అన్నారు. ఈ సందర్భంగా ఆలేరు పట్టణ కేంద్రంలో ఉచిత బస్తీ ట్యూషన్లు ప్రారంభించబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రొటేరియన్ కోటగిరి అమర్నాథ్, పాఠశాల ప్రిన్సిపల్ పి సరోజిని, ఇంచార్జ్ జి మాధవ్ రెడ్డి, సంస్థ జిల్లా అధ్యక్షులు కంతుల శంకర్, చుక్క చంద్రయ్య, బడుగు జహంగీర్, వస్తం ఆంజనేయులు, ఎగ్గిడి శీను, సుక్కరాజు, మాధవ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

విద్యార్థుల అడ్మిషన్లను పకడ్బందీగా నమోదు చేయాలి

నవతెలంగాణ-గుండాల



ప్రతి పాఠశాలలో విద్యార్థుల అడ్మిషన్లను యుడైస్ ప్లస్‌లో పకడ్బందీగా నమోదు చేస్తూ, రికార్డులను సక్రమంగా నిర్వహిస్తూ సకాలంలో ఉన్నతాధికారులకు రిపోర్టులు అందించాలని యాదాద్రి జిల్లా డీఈఓ ఆఫీసు ప్లానింగ్ కోఆర్డినేటర్ శ్రీహరి అయ్యంగార్ అన్నారు. రికార్డుల పరిశీలనలో భాగంగా గుండాల ఎంఆర్సీని సందర్శించిన ఆయన డ్రా బాక్సులోని విద్యార్థులను చైల్డ్ ట్రాక్ చేసి క్లియర్ చేయాలని సూచించారు. కొత్తగా వచ్చిన ఆరు కంప్యూటర్లను పరిశీలించి, సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఐఈ కోఆర్డినేటర్ పి లింగారెడ్డి, ఎమ్మార్సీ సిబ్బంది డి నరేష్, డి లింగయ్య, సీతారాంపురం హెచ్ఎం లింగస్వామి, మెసెంజర్ ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శుక్రవారం | ఫిబ్రవరి 02, 2024 | www.navatelangana.com

అంకెల గారడీతో మోడీ చేసే మాయ

- డీసీసీ జిల్లా అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో అంకెల గారడి తప్ప మరొకటి లేదు. బడుగు, బలహీన వర్గాలను మోడీ మరోసారి మాయ చేసే ప్రయత్నం మాత్రమే. బడ్జెట్లో అనేక రంగాలను విస్మరించారు. ప్రధానంగా రైతులను విస్మరించారు. పేదలకు ఇల్లు కటిస్తామంటున్నారు. గత 10 ఏళ్లలో ఒక్క ఇల్లు కట్టివ్వలేదు. ఇప్పుడు కట్టిస్తా మంటే ఎవరు నమ్మరు. ఇది పేద ప్రజలకు పనికొచ్చే బడ్జెట్ కాదు. కేవలం పారిశ్రామికవేత్తలు, బడా బాబులకు పనికొచ్చే బడ్జెట్.

సర్పంచ్‌ను సన్మానించిన జెడ్పీటీసీ

నవతెలంగాణ-మర్రిగూడ



మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ నల్ల యాదయ్యతో పాటు పాలకవర్గం సభ్యులను గురువారం జెడ్పీటీసీ పాశం సురేందర్ రెడ్డి, ఎంపీడీవో జే.వెంకటేశ్వరరావు సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నల్ల యాదయ్య మాట్లాడుతూ మర్రిగూడ గ్రామస్తులకు సేవ చేసే భాగ్యం దొరకడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు.తనకు ఓటు వేసి గెలిపించిన గ్రామస్తులకు, సహకరించిన మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యూసుఫ్,వార్డు మెంబర్లు,కార్యాలయ సిబ్బంది,అంగన్వాడి టీచర్లు, పాల్గొన్నారు.

మట్టిని పోశారు-రోడ్డు వేయడం మరిచారు

- ఇరుకుగా మారిన రోడ్డు
- ఇబ్బందుల్లో వాహనదారులు,ప్రజలు

నవతెలంగాణ-నాంపల్లి

మండలంలోని దేవత్ పల్లి, శర్భాపురం గ్రామాలకు ప్రధాన రోడ్డు సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం నిధులు కేటాయిుంచినా కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల ఉన్న సమస్యలకు తోడు కొత్త సమస్యలు వచ్చి పడ్డాయని వాహనదారులు, ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని దేవత్ పల్లి, శర్భాపురం గ్రామాలు నాగార్జునసాగర్-హైదరాబాద్ ప్రధాన రహదారికి దగ్గరగా ఉన్నప్పటికీ అక్కడి నుండి ఈ గ్రామాలకు సరైన దారి లేక ప్రజలు, వాహనదారులు ఎంతో కాలంగా రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ ఇచ్చిన హామీ ప్రకారం నాగార్జునసాగర్ - హైదరాబాద్ ప్రధాన రోడ్డు నుండి దేవత్ పల్లి మీదుగా శర్భాపురం వరకు 4.5 కిలోమీటర్లు ఉన్న మట్టి రోడ్డును బీటీ రోడ్డుగా మార్చటానికి అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్ టి ఎస్ డి ఎఫ్ నిధుల నుండి 4.35 కోట్ల రూపాయలు మంజూరు చేసింది. గతేడాది సెప్టెంబర్



16 న మునుగోడు మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కానీ పనులు చేయడానికి టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ మాత్రం ఆగ మేఘాల మీద పనులు మొదలుపెట్టి కల్వర్టులు నిర్మించి, రోడ్డుకు ఇరువైపులా పెద్ద పెద్ద గుంతలు తొవ్వి సుమారు రెండు ఫీట్ల ఎత్తు మట్టి (బర్మ) పోశారు. ప్రధాన రోడ్డు నిర్మించకుండా వదిలేయడంతో రోడ్డు ఇరుకుగా మారింది. ఎదురుగా వాహనాలు వచ్చినా, వాహనాలకు పశువులు, మేకలు, గొర్రెలు ఎదురుగా వచ్చినా పక్కకు వెళ్లే అవకాశం లేక ఇబ్బందులు పడుతున్నారు.

రోడ్డు వేయకుండా వదిలేశారు
బుడిగపాక ఇద్దయ్య, రైతు, దేవత్ పల్లి

రోడ్డు పక్కన రెండు దిక్కుల పెద్ద పెద్ద గుంతలు తీసి, ఎత్తుగా మట్టి పోశారు. దీంతో రోడ్డు ఇరుకుగా మారింది. ఈ రోడ్డు మీద ఎడ్ల బండ్లు, బడి పిల్లల ఆటోలు, ట్రాక్టర్లు వచ్చేటప్పుడు పోయేటప్పుడు ఏదైనా ఎదురెదురు వస్తే ఏ పక్కకు తొలగి పోరాక చాలా ఇబ్బంది పడుతున్నం. దుమ్ముతో సచ్చిపోతున్నం. ఆరోగ్యాలు పాడవుతున్నాయి. తొందరగా డాంబర్ రోడ్డు వేసి మా కష్టాలను తీర్చండి.

రోడ్డు కాంట్రాక్టర్ వివరణ: ఈ రోడ్డుతో పాటుగా ఇతర మండలాల్లో కూడా చాలా పనులు చేపట్టి పూర్తి చేశాం. కానీ ప్రభుత్వం నుండి చేసిన పనులకు బిల్లులు రాకపోవడం వల్ల ఆర్థిక ఇబ్బందులతో రోడ్డు నిర్మాణ పనులను చేయలేక మధ్యలో నిలిపివేయాల్సి వచ్చింది. చేసిన పనులకు బిల్లులు వచ్చిన వెంటనే ఈ రోడ్డు పనిని పూర్తి చేస్తాం.

పంచాయతీరాజ్ ఏఈ సతీష్ రెడ్డి వివరణ

కాంట్రాక్టర్‌కు బ్యాంకు గ్యారంటీ రావడంలో సాంకేతిక సమస్య ఏర్పడి రోడ్డు నిర్మాణ పనులు మధ్యలో నిలిచిపోయాయి. త్వరలో పనులు చేపట్టి రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తాం.

నిర్మలా సీతారామన్ ఎకౌంటు బడ్జెట్ అంకెల గారడి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ-నల్గొండటౌన్



నిర్మలా సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ అంకెల గారడి.దీంతో ప్రజలకు ఒరిగేది ఏమీ లేదు. ఈ ఐదేండ్లకాలంలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో ప్రజలకు ఎంత మాత్రం ప్రయోజనం జరగలేదు. పార్లమెంటులో ఐదేండ్లకాలంలో సాధించిన పురోగతి గురించి చెప్పిందే గాని దాని ద్వారా ప్రజలకు ఏమాత్రం ప్రయోజనం జరిగిందో చెప్పలేదు. క్రమంగా వ్యవసాయ రంగంలో పెట్టుబడులు పెరగడం పండించిన పంటలకు మద్దతు ధరలు రాకపోవడంతో తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడింది. మార్కెట్ స్థిరీకరణ, వడ్డీ లేని వ్యవసాయ రుణాల ప్రస్తావన లేదు. ఉపాధి హామీ పని దినాలు, కనీస వేతనాలు పెంపునకు కృషి లేదు.. పేదలు వినియోగించే పెట్రోలు, డీజిల్ గ్యాస్ ధరలను నియంత్రించడంలో ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో వివరించలేదు. వెనుకబడిన ప్రాంతాలు, మైనార్టీల అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకున్నారో చెప్పలేదు. వేతన జీవులకు ట్యాక్సీ కట్టే వారికి ఎలాంటి రిలాక్సేషన్ ఇవ్వలేదు. కార్పొరేట్ శక్తులకు మాత్రం ట్యాక్స్ మినహాయింపు ఇవ్వడం ఆశ్చర్యంగా ఉంది. ప్రజలు ఇండ్లు నిర్మించడానికి బ్యాంకుల్లో రుణాలు తీసుకుంటే వడ్డీ మీద వడ్డీ వేస్తున్నారు. లాభాల్లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మి నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తుంది. ఈ ఐదేండ్ల కాలంలో నిరుద్యోగుల సంఖ్యను పెంచింది తప్ప తగ్గించలేదు. మొత్తంగా పరిశీలిస్తే నిర్మల సీతారామన్ బడ్జెట్ దేశ ఆర్థిక వ్యవస్థను అతలాకుతలం చేసే విధంగా ఉంది. పేద, మధ్యతరగతి ప్రజలకు ఈ బడ్జెట్ తో ఏమి ఒరిగేదేమిలేదు.ఈ బడ్జెట్ కి వ్యతిరేకంగా ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమించాలి.

సంపన్న వర్గాలకు కార్పొరేట్ వర్గాలకు మేలు చేసే బడ్జెట్

- సీపీఐ జిల్లా కార్యదర్శినెల్లికంటి సత్యం

నవతెలంగాణ-నల్లగొండటౌన్



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా సంపన్న వర్గాలకు కార్పొరేట్ వర్గాలకు మాత్రమే మేలు చేసే విధంగా బడ్జెట్ ఉన్నది. రైతులకు మద్దతు ధర గాని కార్మికులకు ఈ బడ్జెట్లో ఏ.మాత్రం కూడాపేర్కొనలేది. తెలంగాణఆంధ్ర విభజన చట్టం అంశాలను గాని రంగారెడ్డి పాలమూరు ప్రాజెక్టు జాతీయ హోదా ఇవ్వడం గానీ ఈ బడ్జెట్ లో చోటు లేకపోవడం తెలంగాణ ప్రజలకు నల్గొండ జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగింది. రైల్వే లైన్ కూడా నల్లగొండ జిల్లా నుండి ఎలాంటి బడ్జెట్లో లేదు. పూర్తిగా ఈ బడ్జెట్ ప్రజలకు ఉపయోగపడే బడ్జెట్ కాదు.

దళిత సమగ్రాభివృద్ధిపై చిత్తశుద్ధి లేని కేంద్ర బడ్జెట్

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున విమర్శ

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంటు బడ్జెట్ దళితులకు అంకెల్లో పెరుగుదల ఖర్చులో తరుగుదలగా ఉందని దళితుల సమగ్ర అభివృద్ధి పట్ల స్పష్టత లేదని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. మొత్తం బడ్జెట్ 47,60కోట్ల రూ. లు కాగా దళితులకు సబ్ ప్లాన్ కింద రూ. 165597 కోట్ల లు కేటాయించారని, గత బడ్జెట్ తో పోల్చితే అంకెల్లో పెరుగుదల ఉంది. కానీ గతేడాది కేటాయించిన బడ్జెట్ లో 40శాతం నిధులు ఖర్చు చేయకుండానే మురుగబెట్టారని విమర్శించారు. 102శాఖల ద్వారా ఖర్చు పెడుతున్న ప్రభుత్వం అందరితో కలిపి ఖర్చు చేస్తూ మోసం చేస్తుంది. దళితుల ప్రత్యక్ష ప్రయోజనాల కోసం సబ్ ప్లాన్ నిధులు ఖర్చు చేయాలి. ప్రధాన మంత్రి ఆవాజ్ యోజన కింద 2015-2023 వరకు 2,50,084 పక్కాగృహాలు తెలంగాణ కోసం మంజూరు చేసిందని 224339 ఇండ్లు నిర్మాణం చేసి కేవలం 123933 ఇండ్లు మాత్రమే పంపిణీ చేసింది. ఈ సారి బడ్జెట్ లో 2 కోట్ల ఇండ్ల నిర్మాణం చేపడుతామని ప్రగల్భాలు పలుకుతుంది. ఈ మొత్తం బడ్జెట్ తీరు చుస్తే బడా పారిశ్రామిక వేత్తలకు ఊడిగం చేస్తూ పేదలకు ద్రోహం చేసేదిగా ఉంది.

నేటి నుంచి గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన

నవతెలంగాణ-నాంపల్లి

సర్పంచుల పదవీకాలం ముగియడంతో నేటి నుంచి గ్రామాలలో ప్రత్యేక అధికారుల పాలనకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ప్రత్యేక అధికారులుగా మండల పరిషత్, రెవెన్యూ, ఆర్‌డబ్ల్యూఎస్, వెటర్నరీ అధికారులను నియమించారు. నాంపల్లి మండలంలోని 32 గ్రామపంచాయతీలను 11 క్లస్టర్లుగా ఏర్పాటు చేశారు. నాంపల్లి, చిట్టెంపహాడ్, తిరుమలగిరి గ్రామాలకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె .శేషుకుమార్, మహమ్మదాపురం, గానుగుపల్లి, గట్ల మల్లేపల్లి గ్రామాలకు డిప్యూటీ తాసిల్దార్ ఇస్సాక్, సుంకిశాల, ముష్టిపల్లి, బండ తిమ్మాపురం గ్రామాలకు మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ ఎండి.జహీర్ ఖాన్, రేవల్లి, తుమ్మలపల్లి గ్రామాలకు ఏఎస్ఓ వెంకన్న, పసునూరు, చల్లవానికుంట, నామా నాయక్ తండా గ్రామాలకు నాంపల్లి తహసిల్దార్ జి.దేవా సింగ్, కేతపల్లి, ఫకీర్ పురం, మేళ్లవాయి గ్రామాలకు వెటర్నరీ డాక్టర్ స్వాతి, రాజ్య తండా, దేవత్ పల్లి, రేఖ్యతండా గ్రామాలకు పంచాయతీరాజ్ ఏఈ సతీష్ రెడ్డి, టీపీ గౌరారం, తుంగపహాడ్, మల్లపురాజుపల్లి గ్రామాలకు మండల సర్వేయర్ రాణా ప్రతాప్ సింగ్, వడ్డేపల్లి, నెవిళ్ల గూడెం, స్వాములవారి లింగోటం గ్రామాలకు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రామచంద్రయ్య, నేరెళ్లపల్లి, దామెర, నరసింహుల గూడెం గ్రామాలకు మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, పెద్దాపురం, రాందాస్ తండా, జాన్ తండా గ్రామాలకు మండల పంచాయతీ అధికారి సుదర్శన్ లను ఆయా గ్రామాలకు ప్రత్యేక అధికారులుగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. నియమించబడిన ప్రత్యేక అధికారులు నేటి నుంచి బాధ్యతలు స్వీకరించి నిన్నటి వరకు సర్పంచులు నిర్వర్తించిన బాధ్యతలను ఇకమీదట ప్రత్యేక అధికారులు నిర్వర్తించనున్నారు. తిరిగి సర్పంచులు ఎన్నికయ్యే వరకు ప్రత్యేక అధికారులు కొనసాగే అవకాశం ఉన్నది.

ఎంజీయూలో నూతన అధికారుల నియామకం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఎంజీయూలో గురువారం వివిధ శాఖలకు నూతన అధికారులను నియమిస్తూ ఉప కులపతి ఆచార్య గోపాల్ రెడ్డి, పాలకమండలి నిర్ణయానుసారంగా ఆర్ట్స్ కళాశాల ఆర్థిక శాస్త్ర అధ్యాపకుడు ఆచార్య కొప్పుల అంజిరెడ్డిని సోషల్ సైన్సెస్ డీన్‌గా, రసాయన శాస్త్ర విభాగం అధ్యాపకురాలు ఆచార్య వసంతను సైన్సెస్ డీన్‌గా నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి ఉత్తర్వులు జారీ చేశారు. పరీక్షల నియంత్రణ అధికారిగా గణిత శాస్త్ర అధ్యాపకులు డా జి ఉపేందర్ రెడ్డి నీ, ఐక్యూ ఏ సి డైరెక్టర్ గా డా మిరియాల రమేష్ ను, ఆడిట్ సెల్ డిప్యూటీ డైరెక్టర్ గా డా జక్క సురేష్ రెడ్డి ని, కాలేజీ డెవలప్‌మెంట్ కౌన్సిల్ కోఆర్డినేటర్ గా ఇంజనీరింగ్ విభాగం అధ్యాపకురాలు జయంతిని నియమించారు. అనంతరం బాధ్యతలు స్వీకరించిన అధికారులను అభినందించారు.

రేషన్ కార్డు ఈకేవైసీ చివరి తేదీ28

నవతెలంగాణ-కేతెపల్లి

రేషన్ కార్డుదారులు తమ ఈకేవైసీ ఈ నెల 28 తేదీ వరకు చేసుకునేందుకు గడువు పొడిగించారని జిల్లా పౌరసరఫరాల అధికారి వి.వెంకటేశ్వర్లు చెప్పారు. గురువారం స్థానిక మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో రేషన్ కార్డు దారుల ఈకేవైసీ ప్రోగ్రాంపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డు లబ్దిదారులు తమ ఈ కేవైసీని ఈనెల 29లోపు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఇన్ మధుసూదన్ రెడ్డి డిప్యూటీ తహసీల్దార్ సివిల్ సప్లయ్ ఆర్ జ్యోతి , రేషన్ డీలర్లు మండలం అధ్యక్షులు పులిచింత సుత్తి రెడ్డి ప్రధాన కార్యదర్శి వెంకట్ రెడ్డి పలువురు రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

ఎస్సై అంతిరెడ్డికి సన్మానం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నూతన ఎస్సై నర్ర అంతిరెడ్డిని గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో నార్కట్ పల్లి షాప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు బోడ వెంకన్నఉపాధ్యక్షులు కొప్పు అంజన్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బోయపల్లి శ్రవణ్ గౌడ్, పసునూరిశివరాం గుప్త, పల్లెర్ల నాగరాజు, సహాయ కార్యదర్శి రమేష్ రెడ్డి, కోశాధికారి కనకారావు, గుంటూజు రమేష్ చారి, సంతోష్ , సహాయ కార్యదర్శి, అందోజు మహేంద్ర చారి, పల్లెర్ల సత్యనారాయణ షణ్ముఖ చారి, తండా వెంకన్న, బుచ్చిరెడ్డి, గౌరవ సలహాదారులు, నల్లగొండ నాగరాజు, అర్థం శ్రీనివాస్, వీర కుమార్ బెల్లీ దశరథ, కునుకుర్తి సత్యనారాయణ, శంకరాచారి, రామాచారి, తడక మల్ల ప్రసాద్ పాల్గొన్నారు.

పంట పొలాలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి

నవతెలంగాణ-గుండాల

మండలంలోని పాటిమట్ల గ్రామంలో జిల్లా వ్యవసాయ అధికారి కె అనురాధ వరి పొలాలను క్షేత్ర స్థాయిలో పరిశీలి ంచారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వరిలో కాండం తొలుచు పురుగు ఉధృతిని గమనిం చడం జరిగిందని ఈ పురుగుల నివారణకు



రైతుకు వెంటనే తగు నివారణ చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. దీని నివారణకు కొరకు రైతులు కార్టాప్ హైడ్రో క్లోరైడ్ 2 గ్రాములు మరియు క్లోరాంత్రనిలిప్రోల్ 0.3 మీ.లికి లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి కె.స్వప్న, వ్యవసాయ విస్తరణ అధికారి ఎం.అశోక్ కుమార్ రైతులు బండ సంజీవ రెడ్డి,సుంకరి భూపాల్,మోతె సంజీవ రెడ్డి, బండి రాజు, మోతె నరేందర్ తదితర రైతులు పాల్గొన్నారు.

ఆధార్ అనుసంధానాన్ని తొలగించాలి

నవతెలంగాణ-చండూర్

ఉపాధి హామీలో పనిచేస్తున్న కూలీల పట్ల శాపంగా మారిన ఆధార అనుసందనాన్ని తొలగించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బొలుగురి నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానికంగా నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండుసార్లు ఫొటో పద్ధతిని, ఆధార్ సీడింగ్, ఆలస్యపు వేతనాలు, తదితర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నలపరాజు రామలింగయ్య, మండల కార్యదర్శి నలపరాజు సతీష్,నాయకులు పల్లె యాదయ్య, బొడ్డు వెంకటేశ్వర్లు, కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఉషయ్య, బరిగెల వెంకటేష్, గంట రమేష్, జెల్ల శ్రీను,బండమీడి వెంకన్న, దోటి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

మీలా సత్యనారాయణ కాంస్య విగ్రహాన్ని నెలకొల్పుతాం

- మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



జాతీయ స్థాయిలో సూర్యాపేటకు పేరు తెచ్చిన ప్రముఖ పారిశ్రామిక వేత్త మీలా సత్యనారాయణ కాంస్య విగ్రహాన్ని పట్టణంలో ఏర్పాటు చేస్తామని మాజీ మంత్రి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. బుధవారం రాత్రి స్థానిక త్రివేణి ఫంక్షన్ హాల్‌లో సుధాబ్యాంకు 24 వ వార్షికోత్సవ వేడుకల్లో నిర్వహించిన త్యాగరాజ ఆరాధన ఉత్సవాల్లో ఆయన మాట్లాడారు. సంగీతమంటే మనుషులతో పాటు పశు పక్ష్యాదులు కూడా స్పందిస్తాయన్నారు. ఆవులు సంగీతం విని పరవశించి పోతాయన్నారు. పట్టణంలో చాలామంది కళాకారులు, కళాపోషకులు వున్నారని కళాకారులను ప్రోత్సాహించాలని పేర్కొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి రవీంద్ర భారతి లేకపోవడం దురదృష్టకరమన్నారు. గత ప్రభుత్వంలో రవీంద్రభారతి నిర్మాణం కోసం 25 కోట్లు మంజూరు అయినప్పటికీ నిర్మాణం కాలేదని, సూర్యాపేట లో రవీంద్ర భారతి నిర్మాణం చేస్తామని తెలిపారు. సుధాబ్యాంకు ద్వారా గ్రామీణ ప్రాంతాలలో వున్న పేదవారికి సహాయం చేయాలని, నిరుద్యోగ యుతకు స్వయం ఉపాధి కోసం రుణాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుధాబ్యాంకు చైర్మెన్ మీలా మహదేవ్, మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఇమ్మడి సోమనర్సయ్య, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్, రాష్ట్ర అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ పెద్దిరెడ్డి రాజా, ప్రముఖ గాయని శోభారాజ్, సుధాబ్యాంకు వైస్ చైర్మెన్ పొనుగోటి నిర్మల, డైరెక్టర్ లు భోనగిరి భాస్కర్, అనంతుల ప్రభాకర్, మీలా సందీప్, కామ్లేకర్ శంకర్ లాల్, చామల అశోక్, కక్కిరేణి చంద్రశేఖర్, భానావత్ సుజాత, అడ్వకేట్ శశిధర్, గెల్లి అంజన్ ప్రసాద్, డీ.ఎస్ .వి.శర్మ,జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మాశెట్టి అనంతరాములు, మీలా వంశి,కొత్త మల్లికార్జున్,మంచాల రంగయ్య పాల్గొన్నారు.

జిల్లా వక్ఫ్ భూముల పరిరక్షణ వేదిక ఏర్పాటు

నవతెలంగాణ-ఆలేరుటౌను



జిల్లాలోని వక్ఫ్ భూముల పరిరక్షణ కోసం పరిరక్షణవేదికకు ఏర్పాటుకు శ్రీకారం చుట్టినట్లు, వేదిక జిల్లా కన్వీనర్ ఎంఏ ఇక్బాల్ ఆలేర్ పట్టణంలో గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వేదికకు ముఖ్య సలహాదారులుగా సీనియర్ న్యాయవాది ఎంఏ రహీం, అంజుమన్ నాయకులు ఇక్బాల్ చౌదరి, ఎస్.కె లతీఫ్, కో కన్వీనర్‌గా షేక్ హమీద్ పాషా, జిల్లా కార్య నిర్వాహక సభ్యులుగా మీరు ఖాజా అలీ, ఎండి ముక్తార్ హుస్సేన్, ఎండి యూసుఫ్‌అలీ, ఖాజం అహ్మద్, అబ్దుల్ రెహమాన్, ఎండి అఫాన్, బండారు నరసింహులు, దయ్యాల నరసింహ, కొల్లుల వివేక్, కందుల హనుమంతు, ఎండి అజ్మత్ పాషా, ఎండి ఖలీల్, ఎండి ఇబ్రహీం, ఎస్ డి మాజహర్, ఎస్.కె ఇమామ్ పాషా, ఎండి యాకుబ్, ఎండి గౌస్, ఎస్ డి ఉమర్, ఎస్.కె షేర్ ఖాన్ లు ఎన్నికయ్యారని వివరించారు.

ఎమ్మెల్యే వేముల వీరేశం పరామర్శ

నవతెలంగాణ-నకిరేకల్



అనారోగ్యంతో బాధపడుతు నాగోల్ లోని పవన్ సాయి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నకిరేకల్ మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన ముక్కాముల వెంకన్నను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పరామర్శించి, ప్రస్తుత ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. అదేవిధంగా నకిరేకల్ మండలం నోముల గ్రామ మాజీ సర్పంచ్ బాదిని వెంకటరమణ అనారోగ్యంతో భాదపడుతు ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

సర్పంచ్ పదవితోనే ప్రజా సంబంధాలు ఎక్కువ

నవతెలంగాణ-బీబీనగర్

సర్పంచ్ పదవితోనే ప్రజలతో సంబంధాలు ఎక్కువగా ఉంటాయని ఎంపీపీ ఎరుకుల సుధాకర్ గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సర్పంచుల పదవి విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం సర్పంచులకు ఒక్కొక్కరి నీ శాలువాతో సన్మానించి మేమోంటో ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి గోలి ప్రణీతాపింగళ్ రెడ్డి, వైసీపీ వాకిటి గణేష్ రెడ్డి, ఎంపీడీవో శ్రీవాణి, ఎంపీ ఓ స్వాతి, ఆయా గ్రామాల సర్పంచులు గణేష్ యాదవ్, మంచాల రవికుమార్, మల్లా గారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్, కడెం లతా రాజేష్ బాబు, తో పాటు పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఇద్దరు గంజాయి విక్రేతల అరెస్టు

నవతెలంగాణ-నకిరేకల్

కేతపల్లి మండలం కొర్లపాడు టోల్గేట్ వద్ద ఇద్దరు గంజాయి విక్రేతలను అరెస్టు చేసినట్లు నల్లగొండ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ చాణిక్య తెలిపారు. నకిరేకల్ ఎక్సైజ్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మహారాష్ట్రకు చెందిన అన్వర్ హుస్సేన్, షేక్ షకీర్లు భద్రాచలం నుండి ఆర్టీసీ బస్సులో హైదరాబాద్ వెళ్తుండగా పట్టుబడినట్లు తెలిపారు. వీరి నుండి 15 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ సీఐ శేఖర్ ఎస్సై రామకృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) కార్యాలయానికి శంకుస్థాపన

నవతెలంగాణ-నేరేడుచర్ల



మండలంలోని చిల్లేపల్లి గ్రామంలో సీపీఐ(ఎం) కార్యాలయం నిర్మాణం చేసేందుకు గురువారం శంకుస్థాపన చేశారు.. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట కాలంలో హుజూర్‌నగర్ ప్రాంతంలోని చిల్లెపల్లి, చింతకుంట్ల గ్రామానికి చరిత్ర ఉన్నదన్నారు. ఈ ప్రాంతంలో పేద ప్రజల పక్షాన, రైతాంగ పక్షాన, వ్యవసాయ కూలీల పక్షాన పార్టీ అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు. ఆరోజుల్లోనే గ్రామ సంఘాల నిర్మాణంలో భాగంగా చిల్లెపల్లి గ్రామంలో పార్టీ కార్యాలయాన్ని నిర్మించి, కార్యాలయం ద్వారా పార్టీ కార్యక్రమాలు నిర్వహించారన్నారు. ఈ ప్రాంతంలో ప్రజా సంఘాల ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన నాయకులున్నారని తెలిపారు. ఆ కార్యాలయం నేడు శిథిలావస్థకు చేరుకున్న సందర్భంగా దాన్ని కూలగొట్టి నూతన పార్టీ కార్యాలయాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నేరేడుచర్ల టౌన్ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్, , మండల కార్యదర్శి సిరికొండ శ్రీను , నాయకులు కుంకు తిరుపతయ్య, చిల్లపల్లి గ్రామ శాఖ కార్యదర్శి కొండ వెంకటయ్య గ్రామ నాయకులు గుడుగుంట్ల సాలయ్య మేస్త్రి వెంకటయ్య పాల్గొన్నారు.

ప్రజల ఆర్థిక స్థితి మెరుగు పరచలేని బడ్జెట్

నవతెలంగాణ-నకిరేకల్

దేశ పౌరులందరికీ మెరుగైన జీవన నాణ్యత, ఆత్మగౌరవంతో కూడిన జీవనానికి భరోసా ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది.గత బడ్జెట్లో వార్షిక తలసరి ఆదాయం రూ.1.97 లక్షలకు పెరిగిందని చెప్పారు.గడచిన తొమ్మిది సంవత్సరాల్లో భారత ఆర్థిక వ్యవస్థ పరిమాణం ఒడిదుడుకులకు గురవుతూనే ఉంది. ప్రపంచవ్యాప్తంగా మాంద్యం పరిస్థితులు కనిపిస్తున్న తరుణంలో ఆర్థిక వ్యవస్థ మరింత పటిష్ఠ పరుచుటకు బడ్జెట్లో తగిన చర్యలు రూపొందించలేదు.రోజు రోజుకి పెరిగిపోతున్న ద్రవ్యోల్బణంపై ఆందోళన చెందాల్సిన పరిస్థితి ఏర్పడింది. అధిక ధరలతో సామాన్యులు అతలాకుతలమవుతున్నారు. ప్రస్తుతం దేశ జీడీపీలో ద్రవ్యలోటు 5.8శాతం ఉందని చెప్పారు. ద్రవ్యలోటు పూరించుటకు తగిన చర్యలు బడ్జెట్లో ప్రస్తావించలేదు.

నల్గొండ పార్లమెంట్ టికెట్‌ను బీసీలకు కేటాయించాలి

- జాజుల లింగంగౌడ్

నవతెలంగాణ-మిర్యాలగూడ

బీసీల జనాభా దామాషా ప్రకారం అన్ని రాజకీయ పార్టీలు నల్గొండ పార్లమెంట్ స్థానాన్ని బీసీలకే కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్ని రాజకీయ పార్టీలను గురువారం ఒక ప్రకటనలో కోరారు. నల్గొండ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఒక్క బీసీకి కూడా ఎమ్మెల్యే టికెట్ కేటాయించలేదని పేర్కొన్నారు. మిగితా పార్టీలు ఇచ్చిన బీసీలు ఎమ్మెల్యేలుగా ఎన్నిక కాలేకపోయారని పార్లమెంట్ పరిధిలో ఒక్క బీసీ ఎమ్మెల్యే లేకపోవడం చాలా బాధాకరమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం పాటించి మెజార్టీగా ఉన్న బీసీలకు ఎంపీ టికెట్ కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ

నవతెలంగాణ-మర్రిగూడ

మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో గురువారం ప్రధానోపాధ్యాయులు అంజయ్య, స్టడీ మెటీరియల్స్ దాత మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ పాల్వాయి అనిల్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పొనుగుంటి శేఖర్,పగడాల చిన్న అంజయ్య,గ్యార యాదయ్య,ఈదా రాములు,పగడాల శ్రీరాములు,అశ్వ క్,సిలువేరు చంద్రయ్య,పగడాల పెద్ద అంజయ్య,పగడాల యాదయ్య,బాబా,పోలపల్లి శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

సర్పంచులకు ఘనంగా వీడుకోలు సన్మానం

నవతెలంగాణ-కట్టంగూర్

మండలంలోని సర్పంచ్‌లకు మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం వీడ్కోలు సన్మాన మహోత్సవము కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ జిల్లా ముత్తిలింగయ్య, ఎంపీడీఓ పోరెళ్ల సునిత సర్పంచ్‌లకు మెమోంటోలు అందజేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఆధర్‌ర్వేజ్. సూపరిండెడెంట్ చింతపల్లి చలపతి, ఏపీఓ రాంమోహన్, ఏపీఎం వినోద, కార్యదర్శులు, మాజీ జెడ్పీటిసి ఎంపిటిసి2 మాద యాదగిరి ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ఐదేండ్ల ప్రగతి నివేదికను సమర్పించిన సర్పంచ్‌లు

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

మండల పరిధిలోని పంతంగి, పెద్దకొండూరు, మందోల్లగూడెం గ్రామాలలో సర్పంచ్ల పదవీకాలం గురువారంతో ముగియడంతో సన్మాన సభలు నిర్వహించారు. 5 సంవత్సరాలపాటు సాధించిన అభివృద్ధిని ప్రజల ముందు ఉంచారు. అనంతరం సర్పంచులు సత్యం, రమేష్ గౌడ్, విజయలక్ష్మి కృష్ణారెడ్డిలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు బోయ ఇందిర, బద్దం కొండల్ రెడ్డి, వెంకటేశం ఉప సర్పంచ్లు లింగస్వామి, ప్రకాశ్ రెడ్డి నాయకులు బీక్షంగౌడ్, జేజే రెడ్డి మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

5
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శుక్రవారం | ఫిబ్రవరి 02, 2024 | www.navatelangana.com

ఫిషర్‌మెన్ అధ్యక్షులుగా రాపాక తిరుపతి

నవతెలంగాణ-రాజాపేట

కాంగ్రెస్ పార్టీ అనుబంధ సొసైటీ అయిన తెలంగాణ ప్రదేశ్ ఫిషర్ మెన్ కాంగ్రెస్ మండల చైర్మెన్‌గా రాజపేట మండలం బసంతాపురం గ్రామానికి చెందిన రాపాక తిరుపతి నియమితులయ్యారు. బుధవారం ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేతుల మీదుగా నియామక పత్రాన్ని ఆయన అందుకున్నాడు. వైస్ చైర్మన్‌గా నమిల గ్రామానికి చెందిన బోయిని తిరుపతిని నియమించగా అయన కూడా నియామక పత్రాన్ని అందుకున్నాడు. జిల్లా చైర్మన్ సామల ధర్మరాజు ముదిరాజ్, వైస్ చైర్మన్ జానకిరామ్‌లు నియమించారు. రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, రాజపేట మండల యువజన విభాగం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇంజ నరేష్, పిట్టల జయ రాములు, గౌర బక్కులు, ఇతర రాజపేట మండల నాయకులు చైర్మన్ రేపాక తిరుపతి, వైస్ చెర్మెన్ బోయిని తిరుపతి లను సత్కరించి అభినందించారు.

సీఎం రేవంత్‌కు ఎమ్మెల్యే వినతి

నవతెలంగాణ-భువనగిరి రూరల్



జిల్లాలోని పోచంపల్లి మండలం జలాల్పూర్ గ్రామంలోని స్వామి రామానంద తీర్థ గ్రామీణ అభివృద్ధి సంస్థను వృత్తి విశ్వవిద్యాలయంగా మార్పు చేయాలంటూ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వినతిపత్రం సీఎం రేవంత్ రెడ్డికి సమర్పించంగా అందుకు సానుకూలంగా స్పందించారని తెలిపారు. అలాగే త్రిబుల్ ఆర్ రింగ్ రోడ్డు అలైన్మెంట్ మార్చాలని కోరగా సీఎం సానుకూలంగా స్పంధించినట్టు తెలిపారు. అలాగే నియోజకవర్గంలోని భునాదిగాని కాలువ మరమ్మతులకు రూ.159.03 కోట్లు, ధర్మారెడ్డి పల్లి కాలువ మరమ్మతులకు రూ.129.80 కోట్లు, పిల్లాయిపల్లి కాల్వ మరమ్మతులకు రూ.95.60 కోట్లు నిధులు కేటాయించాలని, తెలంగాణ సాయుధ రైతు పోరాటయోధుడు రావినారాయణరెడ్డి విగ్రహానికి టాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని కోరినట్టు తెలిపారు. అందుకు సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారన్నారు.

సమాజానికి మంచి చేసే వారి వెంటే నేను

- ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి
- చండూరు గాంధీజీ పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

పాల్గొన్న జబర్దస్త్ ఫేమ్ ఆర్టిస్టులు

నవతెలంగాణ-చండూరు



సమాజానికి ఎవ్వరూ మంచి చేసినా వారి వెంట నేనుంటానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. పట్టణకేంద్రంలోని గాంధీజీ విద్యాసంస్థలో జరిగిన 44వ వార్షికోత్సవ వేడుకలు నిర్వమించారు. ఎమ్మెల్యేకు గాంధీజీ విద్యాసంస్థల చైర్మెన్ డాక్టర్ కోడి శ్రీనివాస్ పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. జ్యోతి ప్రజల్వన చేసి వార్షికోత్సవ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యా వైద్యం అనేది సమాజానికి ఎంతో అవసరమన్నారు. సమాజ సేవ ద్వారా విద్యను, వైద్యాన్ని అందించాలన్నారు. విద్య విషయంలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ సహకారం తప్పకుండా ఉంటుందన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు అందర్ని అలరించాయి. జబర్దస్త్ ఫేమ్ గడ్డం నవీన్, వినోద్ ,శాంతి, శాంతి కుమార్ స్కిట్స్ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్ట చైర్మెన్ గున్న రాజేందర్ రెడ్డి, నల్గొండ డీఈఓ భిక్షపతి, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర కార్యదర్శి యానాలా ప్రభాకర్ రెడ్డి, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు కాందాల పాపిరెడ్డి పాల్గొన్నారు.

అత్యాచారాలను అరికట్టాలి: ఎన్ఎఫ్ఐడబ్ల్యూ

నవతెలంగాణ-భువనగిరి

రాష్ట్రంలో స్త్రీలపై, పిల్లలపై జరుగుతున్న అత్యాచారం అరాచకాలను అరికట్టాలని మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బండి జంగమ్మ డిమాండ్ చేశారు. గురువారం భువనగిరి సీపీఐ జిల్లా కార్యాలయంలో సోమన సవిత అధ్యక్షతన మహిళా సమాఖ్య జిల్లా విస్తృత కౌన్సిల్ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జంగమ్మ మాట్లాడారు. ఈ నెల ఐదున జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు బెల్ట్ షాపులు గ్రామాలలో నిషేధించాలని నిరసన తెలిపాలని అన్నారు. ఈ నెల 7న 500లకే గ్యాస్ అందించడం పట్ల స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుర్రం రాజమణి భాగ్యమ్మ, జయలక్ష్మి, మంగమ్మ అంజమ్మ పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు నెలకు పదివేల జీవన భృతి చెల్లించాలి

- ఆటోయూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందారపు వెంకటేశం

నవతెలంగాణ-భువనగిరి



రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టడంతో ఉపాధి కోల్పోయిన ఆటో కార్మికుల కుటుంబాలకు ప్రతి నెల రూ.10 వేలు ఇచ్చేంత వరకు త్వరలో రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు నిర్వహించినున్నట్లు ఏఐటీయూసీ ఆటో మరియు ట్రాన్స్‌పోర్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందారపు వెంకటేశం తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఎదురుగా భువనగిరి టు మోత్కూరు రూట్ టాటా ఏస్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన జెండా దిమ్మె ఆవిష్కరణ చేసి మాట్లాడారు. ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త గ్రామీణ సమ్మె బంద్‌లో ప్రతి ఒక ఆటో కార్మికుడు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో తెలిపిన విదంగా ఆటో కార్మికుల కోసం సంక్షేమ బోర్డ్ వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, క్యాబ్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి బి తిరుమలేష్, ప్రజా నాట్యమండలి మండలి జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్క వెంకటేష్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోరేటి రాములు, ఎండీ ఇమ్రాన్, జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గనబోయిన వెంకటేష్ (రాణా)సామల భాస్కర్, మోత్కూర్ రూట్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దంటూరి గ్యానేశ్వర్, మద్రిపల్లి సాయి కిరణ్, నాయకులు పంజాల సాయి, గడ్డం జావీద్ పాల్గొన్నారు.

ఎన్ఎస్‌యూఐ నాయకుడిపై అత్యాచారయత్నం కేసు నమోదు

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఎన్ఎస్‌యూఐ జిల్లా నాయకుడు పై మిర్యాలగూడ టూ టౌన్ పోలీసులు అత్యాచార యత్నం కేసును నమోదు చేశారు. పట్టణంలోని అశోక్ నగర్ లో ఉంటున్న ఆ నాయకుడు ఓ బాలికపై అత్యాచారయత్నం చేసినట్లు ఫిర్యాదు అందడంతో ఆ మేరకు కేసు నమోదు చేసినట్టు సీఐ నరసింహారావు తెలిపారు. బాలికను నల్గొండలోని భరోసా కేంద్రానికి తరలించినట్లు చెప్పారు.

పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్‌పై అవగాహన

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



తక్కువ ప్రీమియంతో ఎక్కువ లాభాలున్న పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్‌పై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని పోస్టల్ సూపరింటెండెంట్ వడ్డమూడి వెంకటేశ్వర్లు సూచించారు. పోస్టల్-లైఫ్ ఇన్సురెన్స్‌డే సందర్భంగా గురువారం స్థానిక హౌజింగ్ బోర్డులోని పోస్టల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 192 సంవత్సరాల క్రితం ఏర్పడ్డ పోస్టల్ లైఫ్ఇన్సూరెన్స్ బిపిఎం, ఎబిపిఎంల సహకారంతో విజయవంతంగా మనుగడ సాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ పోస్టుమాస్టర్.బి.సుధా, పబ్లిక్ రిలేషన్ ఇన్స్పెక్టర్ జి సైదులు, బిపిఎం, ఎబిపిఎంలు పాల్గొన్నారు.

విద్యార్థులకు టాలెంట్ టెస్టు

నవతెలుగాణ-మఠంపల్లి

మండల కేంద్రంలో మండలంలో వివిధ పాఠశాలల విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర సోషల్ టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో సాంఘిక శాస్త్రం టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. పరీక్షను మండల విద్యాధికారి పానుగోతు చత్రు నాయక్ గారు ప్రారంభించి మాట్లాడుతూ విద్యార్థులు అన్ని సబ్జెక్టులపై మంచి అవగాహన పెంచుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో టాలెంట్ టెస్ట్ కన్వీనర్ పిల్లుట్ల వీరస్వామి,వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు జి.సతీష్ ,బి. సైదయ్య గౌడ్, బి మల్లేష్, జి. రమేష్, జె.రాజు, ఎస్. సూర్యనారాయణమూర్తి, నరేష్ తదితరులుపాల్గొన్నారు.

వివిధ యూనియన్ల నుండి సీఐటీయూలో చేరికలు

నవతెలంగాణ- హాలియా



నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలో వీవోఏలు భవన నిర్మాణ కార్మికులు హమాలీ కార్మికులు ఎలక్ట్రిషన్ కార్మికులు 250 మంది టీఆర్ఎస్‌కేవీ రాజీనామా చేసి సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి , సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి ఆధ్వర్యంలో చేరారు. పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. చేరిన వారిలో ఎస్కే బషీర్, తిరుమల దుర్గయ్య, రేపెల్లి వెంకటేశ్వర్లు ,ఆనందపాల్ రోశయ్య, గోవిందరాజు ,ఎస్కే సైదు షైన్ ,కాట్నం వెంకటయ్య ,సురేష్, పాపయ్యలతోపాటు 250 మంది సీఐటీయూ కండువా కప్పుకొని యూనియన్‌లో జాయిన్ అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల పక్షాన కార్మిక వర్గం పక్షాన నిలబడేది ఎర్రజెండా మాత్రమేనని ఎరుపులోన మెరుపులు పోరాడే శక్తి గలది ఎర్రజెండా అని వారన్నారు. ఏ ప్రభుత్వాలు అధికారంలో ఉన్న కార్మికుల పక్షాన రాజీలేని పోరాటాలు చేసేది ఒక ఎర్రజెండా మాత్రమేనన్నారు. ఎందరో ప్రాణ త్యాగాలు చేసి కార్మిక సంక్షేమ చట్టాలు తీసుకొచ్చింది ఎర్రజెండా మాత్రానికే కలదని వారన్నారు. సీఐటీయూలో చేరిన వారు మాట్లాడుతూ మాతృ సంస్థలకు రావటం ఎర్ర జెండా కింద పనిచేయడం ఎంతో గౌరవంగా ఉంటుందన్నారు. జెండా మీద పడగానే ఉద్యమం స్ఫూర్తి ఉద్భవిస్తుందని భవిష్యత్తు ఉద్యమాలకు తమ వంతు కర్తవ్యాన్ని అందిస్తామన్నారు. ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెకు వేలాది మంది కార్మికులతో సమ్మెను జయప్రదం కోసం మా వంతు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చిన్న పాక లక్ష్మీనారాయణ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కూన్ రెడ్డి ,నాగిరెడ్డి , సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు కొండేటి శ్రీను, నాయకులు కత్తి శ్రీనివాస్ రెడ్డి, దుబ్బా రామచంద్రయ్య ,కందుకూరు కోటేష్, వనమాల కామేశ్వర్ కోమండ్ల గురువయ్య, ఏసోబు శంకర్ల,లక్ష్మమ్మ, అనూష, అచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

నవతెలంగాణ-మోతె



కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందని స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి అన్నారు .గురువారం మండల కేంద్రంలో కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీచేశారు. అనంతరం మండలంలోని నరసింహపురంలో గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ ప్రభుత్వం ఇప్పటికే రెండు గ్యారెంటి పథకాలు అమలు చేస్తుందన్నారు. ఈ నెలలో మరో రెండు స్కీములు అమలు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మెట్టు అలివేరి నారాయణరెడ్డి , కాంగ్రెస్ మండల అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి ఎంపీపీ ముప్పాని ఆశా శ్రీకాంత్ రెడ్డి , జెడ్పీటీసీ పందిళ్ళపల్లి పుల్లారావు, తహసీల్దార్ ఎన్‌టి. ప్రకాష్ రావు, ఎంపీడీవో హరి సింగ్ నాయక్, కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి, రాంపురం తండా సర్పంచి ఏ.నాగు నాయక్, నరసింహాపురం సర్పంచి కీసర లక్ష్మిసుధాకర్ రెడ్డి ,కోలా లింగయ్య కే లింగమూర్తి ,బట్టి పెళ్లి సైదులు ,మండవ శీను పాల్గొన్నారు.

గ్రామ పాలకవర్గం వీడ్కోలు సభ

నవతెలంగాణ-రాజాపేట

మండల పరిధిలోని నర్సాపూర్ గ్రామపంచాయతీ పాలకవర్గం వీడ్కోలు అభినందన సభ బుధవారం స్థానిక గ్రామ పంచాయితీ ఆవరణలో నిర్వహించారు. సర్పంచి నాగిర్తి గోపాల్ రెడ్డి, వార్డు సభ్యులను అభినందిస్తూ పాల్గొన్న పలువురు మాట్లాడారు. అనంతరం వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి, గాంధీ బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఎమ్మా భాస్కర్, ఉపసర్పంచి, ఇరిటపు రామ్‌రెడ్డి, నర్సాపూర్ ప్రైమరీ స్కూల్ హెడ్‌మాస్టర్, సత్యానారాయణ, వార్డ్ మెంబెర్స్, రామిడి మహిపాల్ రెడ్డి, బొంగోని కర్ణాకర్,ఎలామ్లా పద్మ, తుమ్మ రేణుక, నీల భవానీ, ఎర్ర మల్లేశం, దుబ్బసి నిర్మల, కారోబార్ రవికుమార్, మీసాల జగన్, అంగన్వాడీ టీచర్ పెంటమ్మ , ఆశవర్కర్ మరియా, ఫీల్డ్ అసిస్టెంట్ రామచంద్రం, ఎడ్ల రాములు, లక్ష్మణ్, దుబ్బసి యాదగిరి, నరపాక నర్సమ్మ, దుబ్బసి లక్ష్మి, ఎల్లమ్మ, నీల యాదయ్య, గద్ద సోమరాజా, తుమ్మ యాదయ్య, పూసలి కిష్టయ్య, దుబ్బసి శ్యామలీల, ఎడ్ల మల్లేశం,మీసాల యాదగిరి ఎనమైన ఎల్లశం, నవీన్, దుబ్బసి శ్రీను, గణేష్, భాను, తదితరులున్నారు.

చింతపల్లి మండలంలో ప్రత్యేక అధికారులు

నవతెలంగాణ-చింతపల్లి

మండలంలో 38 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. సర్పంచుల పదవీకాలం ముగియడంతో ప్రత్యేక అధికారుల పరిపాలన ప్రభుత్వం నిర్ణయించింది. చింతపల్లి, వర్మాలకు తహసీల్దార్ శంషుద్దీన్, వింజమూరు ధైర్యపురి తండా కురంపల్లి గ్రామాలకు సూపరింటెండెంట్ ఎన్.సోమేశ్వరరావును, కిష్టరాంపల్లి, రాయనిగూడెంకు డిప్యూటీ తహసీల్దార్ హర్షత్‌ను, నసర్లపల్లి దేనియ తండా, బోత్య తండాలకు ఎంపీడీవో ఎల్.రాజు, తీదేడు, నేలువలపల్లికి ఎంపీఎస్ఓ గోవింద్ రెడ్డి, గడియ గౌరారం, ఉప్పరపల్లి, అజనాపురం, గ్రామాలకు ఏఈ యువరాజును, కురుమేడు గొల్లపల్లి, ప్రశాంతి పురి తండాలకు వెటర్నటీ డాక్టర్ జిజే.పాల్ , ఎమ్ మల్లేపల్లి, పీకే మల్లేపల్లి, సాయిరెడ్డిగూడెం గ్రామాలకు సర్వేయర్ రతన్ లాల్‌ను, గోడుకొండ్ల పోలేపల్లి రాంనగర్ బోటిమిది తండా గ్రామపంచాయతీలకు ఎంపీఓ వెంకన్నను, మదనాపురం, పాలెం తండా, ఉమ్మాపురం గ్రామ పంచాయతీలకు అగ్రికల్చర్ ఆఫీసర్ శ్రవణ్ కుమార్ ని, హోమంతాలపల్లి, మల్లారెడ్డిపల్లి, జరుపుల తండా గ్రామపంచాయతీలకు ఏఈ ఈపీఆర్ జీవన్ సింగ్ ను, చాకలి శేరిపల్లి, తక్కళ్ళపల్లి , రోటి గట్ట తండా, గ్రామపంచాయతీలకు సీడీపీఓ లావణ్య కుమారిని ప్రత్యేక అధికారులుగా నియమించినట్టు ఎంపీడీవో రాజు, తహసీల్దార్ షంషుద్దీన్ తెలిపారు.

ప్రత్యేకాధికారుల కేటాయింపు

చిట్యాలటౌన్ : సర్పంచుల పదవీకాలం ముగియడంతో గురువారంమండలంలోని 18 గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను కేటాయించారు. వనిపాకల ,వట్టిమర్తి గ్రామాలకు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నరసింహ, నేరడ, ఎలికట్టే గ్రామాలకు ఆర్ అండ్ బి ఏఈ సంతోష్ కుమార్, ఉరుమడ్ల, తాళ్ల వెళ్ళాముల, వెంబాయి గ్రామాలకు ఎంపీడీవో బి లాజర్, పెదకాపర్తి, ఆరెగూడెం గ్రామాలకు ఎంపీఓ ఏ పద్మ, చిన్న కాపర్తి బోయగుబ్బ గ్రామాలకు మండల వ్యవసాయ అధికారి గిరిబాబు, వెలిమినేడు పిట్టంపల్లి బొంగని చెరువు గ్రామాలకు వెటర్నరీ డాక్టర్ అమరేందర్, ఏపూరు పెరిపెళ్లి గ్రామాలకు డిప్యూటీ తహసీల్దార్ రాగ్యా నాయక్, గుండ్రంపల్లి సుంకనపల్లి గ్రామాలకు తహసీల్దార్ దశరథలను ప్రత్యేక అధికారులుగా నియమించారు.

ఎల్‌ఓసీ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-గుండాల

ఆపద సమయంలో పేదలకు ఎల్‌ఓసీ అండగా వుంటుందని ప్రజలు వినియోగించుకోవాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. గురువారం మున్సిపల్ కేంద్రంలోని సాయి నగర్ కాలనీకి చెందిన మల్యాల వీరాచారి అనారోగ్యంతో పంజాగుట్ట నిమ్స్ ఆస్పత్రిలో డయాలసిస్ చికిత్స పొందుతున్న ఆయనకు ఎమ్మెల్యే చేతుల మీదుగా లక్షా యాభై వేల రూపాయల ఎల్‌ఓసి చెక్కును అందజేశారు.

డీఐఈఓను సస్పెండ్ చేయాలి

నవతెలంగాణ-నకిరేకల్

విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి దస్రూనాయక్ పై విచారణ చేపట్టి, వెంటనే సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి రవీందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పట్టణ కేంద్రంలో నిర్వహించిన ఆ సంఘం మండల నాయకులలో సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విషయంలో డీఐఈఓ పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవ హరిస్తున్నారని ఆరోపించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా కనీస సౌకర్యాలు లేకుండానే ప్రైవేట్ కళాశాలల నిర్వహణకు అనుమతి ఇస్తున్నారని విమర్శించారు. ఉన్నతాధికారులు స్పందించకపోతే ఎస్ఎఫ్ఎ తరుపున ఆందోళన కార్యక్రమాలు చేపడ తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆ సంఘం ప్రతినిధులు హరీష్, రవి, కిరణ్, వెంకన్న, సైదులు పాల్గొన్నారు.

మంత్రి ఉత్తం సహకారంతో గ్రామాభివృద్ధి

నవతెలంగాణ-పాలకీడు



మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో సర్పంచ్ గా తమ గ్రామాన్ని రెండు కోట్ల నిధులతో అభివృద్ధి చేసి ప్రజల రుణం తీర్చుకున్నానని బిడ్డతండా గ్రామ సర్పంచ్ మోతిలాల్ నాయక్ అన్నారు. గురువారం మండలంలోని బిడ్డతండా గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్‌ను, పాలక వర్గాన్ని సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ పార్టీ నుండి సర్పంచ్‌గా ఎన్నికయ్యానన్నారు. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం స్థానిక సంస్థలకు నిధులివ్వకుండా నిర్లక్ష్యం వహించిందన్నారు. అయినప్పటికీ ప్రస్తుతం జిల్లా మంత్రిగా ఉన్న కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి నల్లగొండ పార్లమెంటు సభ్యులుగా పనిచేస్తున్న సమయంలో అందించిన తోడ్పాటుతో అభివృద్ధి సాధ్యపడిందన్నారు. గ్రామంలో 98శాతం సిసి రోడ్లు, మురుగు కాలువలు నిర్మించానన్నారు. బెట్టేతండా లిఫ్ట్ నిర్మాణం కొరకు రూ.38 కోట్లు మంజూరుకి కృషి చేశానన్నారు. ప్రతి అభివృద్ది పనికి వార్డు సభ్యుల, గ్రామస్తుల సహకారం మరువలేనిదన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ బి.రామారావు, ఉప సర్పంచ్ లావుడ్యా శారద, గ్రామ కార్యదర్శి లక్ష్మీపార్వతి, వార్డు సభ్యులు బద్దు, సుధీర్ ,రవి, శారద, లక్ష్మీ, అరుణ, బాలాజీ, బుజ్జి, కిషన్, కృష్ణ, భారతి, సైదా, భరత్, శ్రీను, మంగ్య, హరి,బంగి, రమేష్, సైదులు, సందీప్, శివాజీ,హరి, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీలో ప్రొటోకాల్ పాటించాలి

- కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కత్తుల కోటి

నవతెలంగాణ-నల్గొండటౌన్

పార్టీ కార్యక్రమాల్లో, ఫ్లెక్సీల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కచ్చితంగా ప్రొటోకాల్ పాటించాలని ఆ పార్టీ సీనియర్ ,జిల్లా ఉపాధ్యక్షుడు కత్తుల కోటి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత కొన్ని రోజులుగా నల్లగొండలో పార్టీ శ్రేణులు వివిధ కార్యక్రమాలకు, పండుగలకు, స్వాగత కార్యక్రమాలకు సంబంధించి పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ నాయక్ ఫొటోను వేయకుండా విస్మరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అదేవిధంగా వివిధ పార్టీల నుంచి కొత్తగా కాంగ్రెస్ పార్టీలోకి వచ్చినవారితో పాటు కాంగ్రెస్ పార్టీలో సభ్యత్వం లేని వారు, కొంతమంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అవగాహన లేకుండా ఈ విధంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. డీసీసీ అధ్యక్షుని పట్ల ఈ విధంగా వ్యవహరించడం తగదన్నారు. పార్టీ కార్యక్రమాలలో, ఫ్లెక్సీలలో కచ్చితంగా డీసీసీ అధ్యక్షుడి ఫొటోను వేయాలని సూచించారు. పార్టీ ప్రొటోకాల్ ను విస్మరిస్తున్న తీరుపై తాను త్వరలోనే ఈ విషయాన్ని టీపీసీసీ, ఏఐసీసీ అధ్యక్షులు దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.ఇప్పటికైనా పార్టీ శ్రేణులు డీసీసీ అధ్యక్షుడిని తగిన విధంగా గౌరవించాలని సూచించారు.

బడుగు బలహీనవర్గాల ఆశా జ్యోతి మారోజు వీరన్న

నవతెలంగాణ-తిరుమలగిరి



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అణగారిన వర్గాల ఐక్యత కోసం నిరంతరం కృషి చేసిన మహోన్నత వ్యక్తి మారోజు వీరన్న అని ఆరాధ్య ఫౌండేషన్ చైర్మెన్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్ అన్నారు. బుధవారం మున్సిపల్ కేంద్రంలోని వంగపల్లి నరసయ్య ఫంక్షన్ హాల్లో విశ్వకర్మ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన మారోజు వీరన్న జయంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దేశంలో అగ్రవర్ణాల చేతిలో అణిచి వేయబడుతున్న దళిత బహుజనుల హక్కుల సాధన కోసం ఐక్యత కోసం వారిని చైతన్యం చేశారన్నారు. మున్సిపల్ కేంద్రంలో మారోజు వీరన్న విగ్రహం, జాజిరెడ్డిగూడెం లో ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహాలను నెలకొల్పడానికి తాను సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు మారోజు సోమాచారి, విశ్వకర్మ సంఘం నాయకులు రచయిత బైరాగి తోపాటు విశ్వకర్మ హక్కుల సాధన సమితి నాయకులు వై.దీన్ దయాల్, అడ్డబొట్టు చారి,పూసోజు సోమాచారి,వై. రవీందర్, మధు తదితరులు పాల్గొన్నారు.

సీఐ వేణుగోపాల్‌కు ఘన సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రూరల్ సీఐగా బాధ్యతలు స్వీకరించి ఆలేరుకు వచ్చిన వేణుగోపాల్‌ని శారాజిపేట సర్పంచ్ బండ పద్మ పర్వతాలు, యూత్ కాంగ్రెస్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ఎస్సై జి వెంకట శీను, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఉట్కూరి సురేష్, యూత్ కాంగ్రెస్ ఆలేరు నియోజకవర్గం ఉపాధ్యక్షుడు పల్లె సంతోష్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాంద్రాజు శివశంకర్, మేకల నరేష్ గౌడ్, బండపల్లి మహేష్, సుంకరి విక్రమ్, నాగరాజు, ఉదయ్, శ్రీకాంత్, కృష్ణ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

వైస్ ఎంపీపీ ఆధ్వర్యంలో సన్మానం

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండల పరిధిలోని సంగెం గ్రామంలో సర్పంచ్, వార్డ్ మెంబర్స్ ఐదు సంవత్సరాల పదవీకాలం విజయవంతంగా పూర్తి చేసినందుకుగాను వైస్ ఎంపీపీ బాతరాజు ఉమాబాల్ నరసింహ ఆధ్వర్యంలో శాలువాలతో గురువారం ఘనంగా సత్కరించడం జరిగింది. అనంతరం యూత్ సభ్యులు సర్పంచును గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల పదవీకాలంలో సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీ, తాగునీటి సదుపాయం, వైకుంఠధామాలు, వివిధ రకాలైన అభివృద్ధి పనులు విజయవంతంగా పూర్తి చేసినందుకు సంతోషంగా ఉందని, గ్రామ ప్రజల సహాయ సహకారాలు ఎల్లప్పుడు తనపై ఉంచినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కీసరి రాంరెడ్డి, ఉప సర్పంచ్ చింతాకుల వినోద నాగరాజు, సెక్రటరీ విజయ్ కాంత్, వార్డ్ మెంబర్స్, గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

2రైటప్‌: మాట్లాడుతున్న వెంకట్‌రెడ్డి

మోడీ పథకాలను ప్రతి గ్రామానికీ చేరవేయాలి

నవతెలంగాణ-చౌటుప్పల్

దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి గ్రామానికి చేరవేయాలని గావ్ ఛలో అభియాన్ నల్లగొండ కన్వీనర్ పల్నాటి వెంకట్‌రెడ్డి తెలిపారు. గురువారం చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లింగోజిగూడెంలోని చీకోటి ఫంక్షన్‌హాల్‌లో గావ్ ఛలో అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకర్, దూడల బిక్షంగౌడ్, గుజ్జుల సురేందర్‌రెడ్డి, కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు, పంతంగి లక్ష్మణ్‌రావు, ఉడుగు వెంకటేశ్‌గౌడ్, దాసోజు బిక్షమాచారి, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, కడారి అయిలయ్య, కాసుల వెంకటేశ్‌గౌడ్, వెల్లంకి పాండుగౌడ్, ఎడ్ల మహేశ్వర్‌రెడ్డి, బుడ్డ సురేశ్ పాల్గొన్నారు.

'మంత్రి అహంకారంతో వ్యవహరిస్తున్నారు'

నవతెలంగాణ-రాజాపేట

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఉద్దేశపూర్వకంగా అహకారంగా వ్యవహరిస్తూ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడని రాజపేట మండలం బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కంచర్ల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం రాజాపేటలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎందిల భాస్కర్ గౌడ్, సట్టు తిరుమలేష, పల్లె సంతోష్ గౌడ్, ఎడ్ల రామచంద్రారెడ్డి, మోత్కుపల్లి నవీన్ కుమార్, బెడిదే వీరేశం, ఎర్ర గోకుల జశ్వంత్, కటకం స్వామి, బాల మల్లయ్య, బొంగొని ఉప్పలయ్య, దుర్గయ్య, రెడ్డబోయిన రాజు, గుంటి కృష్ణ, కోయ బాలరాజ్, మంత్రాల సుమన్, గణేష్, చిగుళ్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఐని సన్మానించిన బీఎస్పీ మండల కమిటీ

నవతెలంగాణ-రామన్నపేట

బహుజన్ సమాజ్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం రామన్నపేట సీఐ ఎన్ వెంకటేశ్వర్లును మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మేడి సంతోష్, ఉపాధక్షులు గుని రాజు, ప్రధాన కార్యదర్శి నకిరేకంటి నర్సింహా, మండల మహిళా కన్వీనర్ బందెల అనిత, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రముఖ సాహితీవేత్త కూరెళ్లకు సన్మానం

నవతెలంగాణ రామన్నపేట

ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్యకు పద్మశ్రీ ప్రకటించిన సందర్భంగా గురువారం డాక్టర్ కూరెళ్లను మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మారోజు అనంత చారి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు ఆకవరం మధుబాబు, కన్నెకంటి వెంకటేశ్వరాచారి, జిల్లా స్వర్ణకార సంఘం ఉపాధ్యక్షులు చోల్లేటి పాండురంగాచారి, ఆకవరం శ్రీనివాసచారి, కాంజోజు శ్రీనివాసాచారి, గంధమోజు దశరథ చారి, శ్రీరామోజు నరసింహచారి, మారోజు రాఘవాచారి, కాంజోజు పాండురంగ చారి, శుభకోటి శశి కృష్ణమాచారి, వెలకుర్తి నరసింహచారి, జానా చారి, శానగొండ పూర్ణ చారి, శానగొండ హేమంతు, మూసోజు నరేష్, చెన్నోజు శ్రీను, చెల్లేటి నరేష్ చారి, తదితరులు పాల్గొన్నారు.

కమిటీల పేరుతో కాలయాపన వద్దు

నవతెలంగాణ-భువనగిరి

ఎమ్మార్పీఎస్ వర్గీకరణ కు కమిటీల పేరుతో మోడీ ప్రభుత్వం కాలయాపన చేయొద్దని రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు చిలుక మారు గణేష్ మాదిగ డిమాండ్ చేశారు ముందుగా ఎమ్మార్పీఎస్ టీఎస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్కు పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో వర్గీకరణ చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందజేశారు. ప్రధాన మంత్రి మోడీ తక్షణమే ఈ పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు చట్ట బద్ధత కల్పించాలి లేనిచో మాదిగ, మాదిగ ఉప కులాల ఓట్లతో ఈ బి. జె. పి పార్టీకి బుద్ధి చెప్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చింతల శంకర్ , సిరీపంగ సుగుణ , కొండాపురం రాములు పాల్గొన్నారు.

ఎస్సై రంగారెడ్డికి సన్మానం

నవతెలంగాణ-మర్రిగూడ

ఉత్తమ ఎస్సైగా ఎన్నికైన కె.రంగారెడ్డిని గురువారం మండల కేంద్రానికి చెందిన చెరుకు శ్రీరామ్ గౌడ్ ఆధ్వర్యంలో సన్మానించి,శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమంచ హరీష్, పానగంటి తేజ, నీల సాయినాథ్, చిలువేరు చందన్,నల్ల వినోద్ పాల్గొన్నారు.

అన్ని జాగ్రత్తలు తీసుకున్న ఎన్నికల బడ్జెట్!

నవతెలంగాణ-సూర్యాపేట

ఎన్నికలు ఇంకా రెండు నెలలు ఉండగా ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్ లో అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లుగా ఉందని సుధా బ్యాంకు ఎండి పెద్దిరెడ్డి గణేష్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సహజంగానే ఎటువంటి సాహసోపేత నిర్ణయాలు తీసుకోకుండా అందరినీ మెప్పించి ఒప్పించే నిర్ణయాలు తీసుకున్నట్లు స్పష్ట మవుతుందని తెలిపారు. డైరెక్ట్ టాక్సెస్ కానీ ఇండైరెక్ట్ టాక్స్ లు కానీ ఎటువంటి మార్పులు చేయటానికి సాహసించలేదన్నారు.జి డి పి రేటు తగ్గకుండా ఉండటానికి అన్ని జాగ్రతలు తీసుకున్నారని పేర్కొన్నారు.కోటి గృహాలకు సోలార్ విద్యుత్ ఇచ్చే ప్రతిపాదన,రైతుల పంటల మద్దతు ధర పెంపు, పంటల బీమా పెంపు వంటివి ఓట్లు కురిపించే చర్యలు తీసుకున్నట్లుగా ఉందని చెప్పారు.

3న చలో ఢిల్లీ

ననవతెలంగాణ-కోదాడరూరల్

మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన విద్యా విధానం - 2020 ఉపసంహరించుకోవాలని విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల3న ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద వేలాది మంది విద్యార్థి, యువజన, మేధావులతో జరిగే మహాధర్నాని విజయవంతం చేయాలని పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.రవి కోరారు. గురువారం పట్టణంలోని లాల్ బంగ్లాలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో పీ వై ఎల్ జిల్లా సహాయ కార్యదర్శి సుందరయ్య, డివిజన్ ఉపాధ్యక్షులు మురళి, నాయకులు శ్రీను, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ- మిర్యాలగూడ

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ జె .రాజు కోరారు. వాకర్స్ అసోసియేషన్, జన మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. .ఈ కార్యక్రమంలో గూడపూరి లక్ష్మణ్, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, సుధాకర్ జనరల్ సెక్రెటరీ,నరేందర్ గౌడ్ జాయింట్ సెక్రెటరీ, నాగేశ్వరరావు కోశాధికారి, డైరెక్టర్లు సత్యనారాయణ, ఇదయ్య, మల్లయ్య, కృష్ణ కాంత్ నాయక్, నరేందర్ బాబు, కృష్ణారెడ్డి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచులకు ఘన సన్మానం

నవతెలంగాణ -చండూరు

మండలంలోని ఆయా గ్రామాల్లో సర్పంచులను గురువారం గ్రామస్తులు సన్మానించారు. తేరాట్ పల్లి సర్పంచ్ వీరమల్ల శ్రీశైలం, పుల్లెంల సర్పంచ్ బోబ్బల సంధ్యారాణి-మురళి మనోహర్ రెడ్డి,ఉప సర్పంచ్,వార్డు సభ్యులు, కో-ఆప్షన్ సభ్యులు గురువారం గ్రామ పంచాయతీ ఆవరణలో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గోరిగి సత్తయ్య, బీజేవైఎం రాష్ట్ర ప్లానింగ్ కమిటీ కన్వీనర్ పిన్నింటి నరేందర్ రెడ్డి,బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నకిరేకంటి లింగస్వామి, గోపిడి నర్సి రెడ్డి, పిన్నింటి వెంకట్ రెడ్డి ,శివర్ల యాదయ్య,హరీష్ ,కిరణ్, దిలీప్, హరీష్ రెడ్డి, శివారెడ్డి పాల్గొన్నారు.

కల్లుగీత కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-చిట్యాలటౌన్

మండలంలోని వెలిమినేడు గ్రామంలో గీత కార్మిక సంఘం ఎన్నికలు గురువారం నిర్వహించారు. కో-ఆపరేటివ్ డైరెక్టర్ కె.దశరథ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. నూతన అధ్యక్షులుగా నాతి వెంకటరామయ్య, ఉపాధ్యక్షులుగా అంతటి స్వామి గౌడ్ ,కార్యదర్శిగా అంతటి అంజయ్య గౌడ్, సహాయ కార్యదర్శిగా కొంపెల్లి వెంకటేష్ గౌడ్ డైరెక్టర్లుగా వీరమల్ల చంద్రయ్య గౌడ్, యాదయ్య గౌడ్, చెరుకు లింగస్వామి గౌడ్, లింగస్వామి గౌడ్ ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల కార్యక్రమంలో వెలిమినేడు మాజీ సర్పంచ్ మల్లయ్య గౌడ్, స్వామి గౌడ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఆదర్శ రైతుల వినతి

నవతెలంగాణ-కట్టంగూర్

ఆదర్శ రైతుల వ్యవస్థను పునరుద్ధరించాలని కోరుతూ మండలంలోని ఆదర్శ రైతులు గురువారం ఎమ్మెల్యే వేముల వీరేశంకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆదర్శరైతులు మాట్లాడుతూ కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్, ఫీల్డ్ అసిస్టెంట్లు, గోపాల మిత్ర, ఆశావర్కర్లకు న్యాయం జరగ్గా ఆదర్శ రైతులకు అన్యాయం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బెజవాడ రామకృష్ణ, గండమల్ల అంతయ్య, యర్కల సైదులు, కుందారపు నర్సిరెడ్డి, బండారు యాదయ్య. పెద్ది వెంకన్న, వరికుప్పల విక్టరీ, కుంభం విజయ్కుమార్రెడ్డి, యర్రమాద శ్రీనివాసరెడ్డి ఉన్నారు.

సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు

నవతెలంగాణ-మర్రిగూడ

మేటి చందాపురం గ్రామపంచాయతీ సర్పంచ్‌గా ఐదేండ్ల పదవి కాలాన్ని పూర్తి చేసేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి గురువారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. తనకు ఓటు వేసి గెలిపించిన గ్రామ ప్రజలకు, మిత్రులకు జీవితాంతం రుణపడి ఉంటానని పేర్కొన్నారు. గ్రామానికి సేవ చేయడం తనకు దక్కిన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. తన తోటి పాలకవర్గం, గ్రామస్తుల సహకారంతో రూ.60లక్షల తో సీసీ రోడ్ల నిర్మాణం, రూ.20 లక్షలతో గ్రామపంచాయతీ బిల్డింగ్, రూ.15 లక్షలతో స్మశాన వాటిక, డంపింగ్ యార్డ్, క్రీడ ప్రాంగణం,హరితహారం వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని పేర్కొన్నారు.

సదరం సర్టిఫికెట్‌కు స్లాట్ బుక్ చేసుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ఈ నెల 3, 24 తేదీల్లో సదరం స్లాట్ బుకింగ్ చేసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి కిరణ్ కుమార్ గురువారం ప్రకటన లో తెలిపారు. మీసేవ కేంద్రం లో ఆధార్ కార్డ్ పాస్ ఫొటోతో స్లాట్ బుక్ చేసుకొని నిర్ణయించిన తేదీలలో ఏరియా హాస్పిటల్ నందు ఉదయం 9 గంటలకు క్యాంప్ కు హాజరు కావాలని పేర్కొన్నారు. క్యాంప్ ఈనెల 7, 22, 29 తేదీల్లో నిర్వహిస్తారని తెలిపారు. మీసేవ కేంద్రంలో ఎలాంటి రుసుం చెల్లించాల్సిన అవసరంలేదని పేర్కొన్నారు.

కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా నరేందర్ రెడ్డి

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షునిగా మండలంలోని జాలుకాల్వకు చెందిన మామిడి నరేందర్‌రెడ్డికి జిల్లా అధ్యక్షులు మర్రి నరసింహరెడ్డి గురువారం నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ. రైతుల, రైతు కూలీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, నా నియామకానికి సహకరించిన స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మొబైల్ షాప్‌ను ప్రారంభించిన కల్లూరి రాంచందర్ రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలో ని స్థానిక ప్రిన్స్ కార్నర్ వద్ద ఏర్పాటు చేసిన మొబైల్ షాప్ ను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రాంచందర్ రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తు యువత వాణిజ్య రంగం లో రావాలి అని తెలిపారు ఈ కార్యక్రమం లో నాగేంద్ర బాబు, వెంకట్,. జానీ నారాయణ పాల్గొన్నారు.

బెండ శ్రీకాంత్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ - భువనగిరి

తెలంగాణ రాష్ట్ర ఓబిసి కోఆర్డినేటర్ బెండ శ్రీకాంత్ జన్మదిన వేడుకలు భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక ఎస్ ఎల్ ఎన్ ఎస్ ఫంక్షన్ హాల్ లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ .ప్రమోద్ కుమార్, పీసీసీ డెలిగేట్ తంగేళ్లపల్లి రవికుమార్, యూత్ కాంగ్రెస్ నాయకులు , ఎడమ ప్రవీణ్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా ఉపాధ్యక్షులు నోముల.తరుణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అవైస్.మజర్ , గుజ్జ పవన్, గుజ్జ రంజిత్‌మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండీ. ఫాస్సుద్దిన్, చిన్నబత్తిని.లోర్థియ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు, రత్న రాజు, ఓబిసి సెల్ పట్టణ మాజీ అధ్యక్షుడు గాజుల కుమార్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిక్కుల వెంకటేష్, పాల్గొన్నారు.

దశదినకర్మకు హాజరైన హరిశంకర్ గౌడ్

నవతెలంగాణ-ఆలేరు టౌన్

మోటకొండూర్ మండల కేంద్రంలో గురువారం మార్గం వెంకటేష్ దశదిన కర్మకి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సుదగాని ఫౌండేషన్ చైర్మెన్ సుధా గాని హరిశంకర్ గౌడ్ హాజరై చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు చిన్ననాటి మిత్రులతో కలిసి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలియజేశారు.

గుండెపోటుతో వ్యక్తి మృతి

నవ తెలంగాణ-వలిగొండరూరల్

మండలంలో ఇరిగేషన్ శాఖలో లస్కర్‌గా విధులు నిర్వహిస్తున్న పెద్దగోని యాదయ్య గుండెపోటుతో మృతి చెందారు. సరైన సమయానికి జీతాలు రాక, ఆర్థిక ఇబ్బందులతో మనస్థాపం చెంది గురువారం గుండె పోటుతో మృతి చెందారని కుటుంబ సభ్యులు తెలిపారు. యాదయ్య కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని, పూర్వపు విఆర్ఏ హక్కుల సాధన సమితి రాష్ట్ర కో చైర్మెన్ దాసరి వీరన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. వారి వెంట రాష్ట్ర నాయకులు మేకల యాదగిరి, చిత్తలూరి స్వామి, సాయి మల్లు, స్వామి, కానుగుల శ్రీనివాస్, ఎడ్ల వెంకన్న, బుంగ చరణ్ రాజ్, ఈదుల బాలస్వామి, బందెల వీరస్వామి, దొడ్డి ప్రేమయ్య, కడారి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.